# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఎమ్మెల్యే చే గంగమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ

లోపలి పేజీలో


విజయవాడ | సంపుటి:13 | సంచిక:313 | ఆదివారం | ఏప్రిల్ 27, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana






-త్వరలో యువసేన లు కూడా వస్తాయట...
-టైగర్ నాగేశ్వరరావు కంటే గొప్పవారు కాదుగా...
-కసబ్ కంటే కంత్రిగాళ్ళు లాగా ఉంటుంటే ..
-నేడు కోటా బియ్యం గోడౌన్ నుండి డిపోలకు ...
-డిపోల నుంచి నేరుగా మాఫీయాగాళ్ల చేతిలోకి ...
-ఆద్యంతం చోద్యం చూస్తున్న ప్రభుత్వ యంత్రాంగం..
-విజిలెన్స్ అండ ఉండగా మాకేల అంటున్న మాఫీయా..
-ధర్మాజిగూడెం ,చాట్రాయి లో చేతులు మారుతున్నా ..
-చేష్టలుడిగి చూస్తున్నట్లు గా ఉంటుంటే ..
-నిఘా వ్యవస్థ కు తెలియకుండా ఇదంతా జరిగుతుందా...
-మామూళ్ల కోసం మూటలను ముట్టుకోరా ..
-నాలుగు కేసులుంటే రౌడీ షీట్ తెరిస్తే...
-అన్ని కేసులు నమోదవుతున్న షీట్ లో కాళీ లేదా...

# రెచ్చిపోతున్న రేషన్ మాఫియా గాళ్ళు...


## డాన్ లంటూ సోషల్ మీడియాలో ప్రచారాలు..

-ప్రభుత్వ సొమ్ము దోచుకు తింటుంటే రాజద్రోహం కాదా ..
-స్మగ్లింగ్ అంటే ఏదయినా ఒకటే అవ్వదా...
-పిడిఎస్ పట్టుబడితే పీడి యాక్ట్ పెట్టలేరా...
-కఠిన చట్టాలు నోట్ల కట్టలకు అడ్డు వస్తున్నాయా...
-కట్టడి చేయలేనప్పుడు కహానీలు దేనికీ...
-పేదవాడికి కూడు దూరం చేస్తున్నా కానరాకపోతే...
-కూటమి ప్రభుత్వంలో కూడా పేదోడికీ ఫలితం శూన్యమేనా...

(రామమోహన్ రెడ్డి)

" Ignorance of the law is no excuse""చట్టం యొక్క అజ్ఞానం క్షమించరాదు" అనేది చట్టపరమైన సూత్రం. దీని అర్థం, చట్టాన్ని ఉల్లంఘించినా, దాని గురించి తెలియకపోవడం వల్ల క్షమణ పొందలేము. అంటే చట్టాన్ని పాటించకపోవడం సాకు కాదు. ఎవరు చట్టాన్ని పాటించడం లేదు...ఏమిటా చట్టం...ఎందుకు చట్టం చుట్టమైనది అంటే చాల రకాం ప్రశ్నలు ఉత్పన్నం అవుతు న్నాయి. బెజవాడ నగరం పెద్దది. ఇలాంటి నగరం లో పందికొక్కులు పడి పట్టణ ప్రాంతంలో ఉన్న పేదవాడి బియ్యాన్ని మొత్తం తినేసి అవినీతి అన్నదానిని మాత్రమే మిగిల్చివేస్తున్నాయి.

మిగతా 2లో



## సమాజంలో అసమానతలు ఉండవు

ప్రజాభూమిప్రతినిధి,శ్రీకాకుళం జిల్లా

ప్రభుత్వ పాలసీలతో ఆర్థికంగా పైకొచ్చిన వారు సమాజంలోని పేదలకు చేయూతనిచ్చి అన్ని విధాలా వారిని అభివృద్ధి చేసేలా చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం బుడగట్లపాలెంలో మత్స్యకారుల సేవలో పథకాన్ని శనివారం ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం ప్రజావేదిక సభలో జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. 'రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలి. పేదలకు ప్రభుత్వ పథకాలు అందివ్వడమే కాకుండా మార్గదర్శుల ద్వారా సాయం అందించి అన్ని విధాలా పైకి తీసుకొచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం.

మిగతా 2లో

# మత్స్యకారుల జీవనప్రమాణాల మెరుగుకు ప్రణాళిక రూపొందిస్తాం

-బుడగట్లపాలెంలో మత్స్యకారుల సేవలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- 1,29,178 కుటుంబాలకు రూ.20,000ల చొప్పున రూ.259 కోట్లు

ప్రజాభూమిప్రతినిధి,శ్రీకాకుళం జిల్లా

మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎన్డీయే ప్రభుత్వం వెన్నంటే ఉంటుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా వారి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. 'మత్స్యకారుల సేవలో' పేరుతో మత్స్యకార భరోసా పథకానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు వేట విరామ సమయానికి సంబంధించి భృతి కింద ఒక్కో కుటుంబానికి ఇచ్చే మొత్తాన్ని రూ.10,000ల నుంచి రూ.20,000లకు

మిగతా 2లో





# గత ఐదేళ్లు జగన్ తుగ్లక్ పాలన సాగించారు

-రాష్ట్రంలో అభివృద్ధిని గత ఐదేళ్లు గాలికొదిలేశారన్న మంత్రి నారాయణ
- మరో మూడేళ్లలో రాజధాని నిర్మాణ పనులు పూర్తి చేస్తామన్న మంత్రి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

గత ఐదేళ్లు వైఎస్ జగన్ తుగ్లక్ పాలన సాగించారని మంత్రి నారాయణ ధ్వజమెత్తారు అభివృద్ధిని గాలికొదిలేశారని విమర్శించారు. వైఎస్సార్సీపీ సర్కార్‌లో నిలిపేసిన పనులన్నీ కూటమి ప్రభుత్వం తిరిగి ప్రారభించిందని గుర్తు చేశారు.

అమరావతిలో రాజధాని నిర్మాణం కోసం 2014-2019లో రైతులు 34,000ల ఎకరాలు ఇచ్చారన్నారు. నెల్లూరులో ఆయన మీడియాతో మాట్లాడారు.అమరావతిలో రూ.64,000ల కోట్లతో అభివృద్ధి పనులు పునఃప్రారంభిస్తున్నామని నారాయణ పేర్కొన్నారు. మరో మూడేళ్లలో రాజధాని నిర్మాణ పనులు పూర్తి చేస్తామని చెప్పారు. రాజధాని పరిసర ప్రాంతాల్లో భూముల విలువ పెరగాలంటే పరిశ్రమలు రావాలన్నారు.





## మద్యం కుంభకోణం కేసు..
## మే 6 వరకు సజ్జల శ్రీధర్‌రెడ్డికి రిమాండ్

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్న లిక్కర్ స్కాం కేసులో మరో వికెట్ పడింది. ఎస్పీవై అగ్రో ఇండస్ట్రీస్ యజమాని సజ్జల శ్రీధర్‌రెడ్డిని శనివార సిట్ అరెస్ట్ చేసింది. లిక్కర్ స్కాం కేసులో ప్రధాన కుట్రదారుల్లో ఒకరిగా సజ్జల శ్రీధర్ రెడ్డిని సిట్ ఆరోపిస్తుంది. ఈ క్రమంలో ఏ-6గా పేర్కొంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా సజ్జల శ్రీధర్ రెడ్డిని శుక్రవారం రాత్రి హైదరాబాద్‌బాద్‌లో అరెస్ట్ చేసిన సిట్ అధికారులు అనంతరం విజయవాడకు తరలించారు.

మిగతా 2లో

## అప్పటిలా కాదు... ఇప్పుడు ప్రతి గ్రామంలో మనం ఉన్నాం

-వైసీపీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో జగన్ వ్యాఖ్యలు
-గతంలో తనను 16 నెలల జైల్లో ఉంచారని వెల్లడి
-ప్రజలే అండగా నిలిచారని స్పష్టీకరణ
-ఇప్పుడు కూడా ప్రజలే తీవ్రంగా స్పందిస్తారని ఆశాభావం

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-



తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్ని తప్పుడు కేసులు నమోదు చేసినా, ఇబ్బందులకు గురి చేసినా తాను కానీ, పార్టీ శ్రేణులు కానీ భయపడే ప్రసక్తి లేదని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో కాంగ్రెస్ హయాంలో తనను అన్యాయంగా 16 నెలల పాటు జైలులో ఉంచారని, పార్టీని నడపలేని పరిస్థితులు కల్పించినా ప్రజలు తనను, పార్టీని ఆదరించారని ఆయన గుర్తు చేసుకున్నారు. పీఏసీ సమావేశంలో జగన్ మాట్లాడుతూ, "నాడు నన్ను 16 నెలలు జైలులో పెట్టారు. పార్టీని నడిపే పరిస్థితి లేకుండా చేశారు. అయినా ప్రజలు ఆశీర్వదించారు.

మిగతా 2లో





## వినడం, ప్రేమించడం నేర్చుకున్నా

-భారత్ జోడో యాత్రలో సరిగ్గా వినడం నేర్చుకున్నట్లు రాహుల్ వెల్లడి
-ప్రజల సమస్యలను లోతుగా ఆలకించడం చాలా ముఖ్యమని గ్రహింపు
-రాజకీయాల్లో 'ప్రేమ', 'ఆప్యాయత' వ్యక్తం చేయడం ప్రారంభించినట్లు వెల్లడి
-ఈ మార్పు ప్రజలతో తన అనుబంధాన్ని సులభతరం చేసిందని వ్యాఖ్య

## భారత్ సమ్మిట్ లో తెలంగాణ ప్రగతిపై సీఎం రేవంత్ రెడ్డి సమగ్ర నివేదన

-రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్, పంటల బీమా అమలు
-యువతకు నైపుణ్య శిక్షణ, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాలు
-మహిళా సాధికారతకు ప్రాధాన్యం, కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యం
-విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు అత్యధిక ప్రాధాన్యత
-తెలంగాణ ప్రగతిపై సీఎం రేవంత్ ప్రసంగం

2

ప్రజాభూమి

### ఘనంగా ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవాలు

ప్రజాభూమి పలాస;
పలాస లోని అభయ ఆంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం కన్నుల పండుగగా నిర్వహించబడింది శనివారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు అలాగే సామూహిక పూజలు నిర్వహించడంతో గుడి ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది పూజా కమిటీ నిర్వాహకులు దాతల ఆధ్వర్యంలో మధ్యాహ్నం



ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులంతా పాల్గొని విజయవంతం పూజని పూర్తి చేశారు.

# రెచ్చిపోతున్న రేషన్ మాఫియా గాళ్ళు...

మొదటిపేజీ తరువాయి
ఈ పందికొక్కులు మిగిల్చిన అవినీతంతా దావణం లా వ్యాపించి ప్రజల జీవన ప్రమాణాలను దహించి వేస్తోంది. దీని వల్ల నీతి లేనిది ప్రజాలకా అధికారులకా...లేక ప్రజాస్వామ్య వ్యవస్థకే నీతి లేకుండా పోతుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఎందుకంటే సివిల్ సప్లై శాఖలోని పలు విభాగం అధికారులు వ్యవహరిస్తున్న తీరు అలా ఉంది. ముఖ్యంగా విజయవాడ పరిధిలో రేషన్ బియ్యం విషయంలో అనుసరిస్తున్న విధానాలు అందరిని అచ్చర్య పరుస్తున్నాయి. వార్డుకోక మాఫీయా గాడు అవతార మెత్తి గన్నీ బ్యాగులతో బియ్యాన్ని తరలిస్తుంటే సంబంధిత అధికారుల చేష్టలు ఎలా ఉన్నాయో అర్థమవుతుంది. విజిలెన్స్ అధికారులు గొడౌన్ సీజ్ చేసిన తాళాలు పగలగొట్టి రేషన్ బియ్యాన్ని తరలించే స్థాయికి మాఫీయా గాళ్ళు రెచ్చిపోయి పైగా మళ్లీ అదే విజిలెన్స్ సీఐ గన్నీ బ్యాగులతో పట్టుకున్నా చర్యలు నామమాత్రంగా ఉంటే ఈ మాఫీయా గాళ్ల సామ్రాజ్యాన్ని కూకటి వేళ్ళతో పేకలించే వారేవరు అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పట్టుబడిన కేటుగాళ్ల కాలర్ ఎగరేసుకుని ప్రభుత్వ యంత్రాంగం పైనే అవాకులు చవాకులు పేలుతుంటే అన్ని తెలిసి కూడా మౌనంగా ఉంటున్న అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు వచ్చిపడుతున్నాయి. అసలు ఈ బియ్యం మాఫీయా గాళ్ళు ఏ ప్రాంతానికి చెందిన వారు వీరు ఎక్కడికి ఎలా పేదల పొట్టకొట్టి రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారనే సమాచారం నిఘా వర్గాల వద్ద లేదని అనుకుంటే అదిపోరాపాటే అవుతుందని చెప్పాలి.ఒక గుమస్తా స్థాయి నుంచి మాఫీయా గా ఎదిగి మీడియా,విజిలెన్స్ వ్యవస్థలనే కించ పరిచేలా ఆరితేరిపోతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నా ఆ కేటుగాళ్లను కట్టడి చేయలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వ యంత్రాంగం ఉందంటే ఏమని ప్రశ్నించాలో ..ఎవరిని నిందించాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

పేద ప్రజల నోటికాడి కూడు దూరం చేస్తూ బియ్యం కట్టలను కొట్టేస్తూ నోట్ల కట్లున్నాయని యువసేన లు కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రచారం సాగుతున్న నేపధ్యం చూస్తే గతం తాలూకు స్టువర్ట్ పురం టైగర్ నాగేశ్వరరావు ను మించి పోయారని అనాలా వద్దా అన్న మీమాంసకు పరిస్థితులు దారితీస్తున్నాయి. ఉగ్రవాదులు కసబ్ ,టైగర్ నాగేశ్వరరావు లనే కట్టడి చేసిన ఈ ఖాకీలకు కోటా బియ్యం కొట్టేస్తున్న ఈ కేటుగాళ్లని నియంత్రణ చేయడం పెద్ద పనికాదేమో అన్నది కూడా వాస్తవమని ఒప్పుకోవాల్సిందే. సాధారణంగా వివిధ నేరాల్లో ను ,రాజకీయ పరమైన కేసుల్లో రౌడీ షీట్ ఓపెన్ చేసే అధికార వ్యవస్థ ఈ మాఫీయా గాళ్ళు ఇన్ని సార్లు పట్టుబడిన వీరి మీద ఎందుకు షీట్ ఓపెన్ చేసి గట్టి చర్యలు చేపట్టలేక పోతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పేదవాడు పస్తులుండకూడదన్న మహోన్నత ఆశయం తో వేల కోట్లు ఖర్చుపెట్టి ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుంటే వాటిని పందికొక్కులాగా తన్నుకు పోతుంటే అది రాజద్రోహం కింద రాదా అన్న చర్చ కూడా జరుగుతోంది.

ప్రపంచంలో అత్యంత విలువైన అరుదుగా లభించే ఎర్రచందనం కోసం ప్రత్యేక టాస్కోఫోర్స్ ఏర్పాటు చేసి కట్టడి చేయగలిగిన సమర్థవంతమైన వ్యవస్థ కలిగి ఉన్నప్పుడు పగలు రాత్రి తేడా లేకుండా పట్టణ ప్రాంతాల్లో నే యధేచ్ఛగా ప్రతినెల ఒకటో తేదీ నుండి 20 వతేది వరకు లారీలకు లారీలు తరలిస్తుంటే అడ్డుకట్ట వేసి వారి అంతు చూడలేని నిస్సహాయ స్థితిలో అధికార వ్యవస్థ ఉందని అంటే అది చాలా పెద్ద పొరపాటు అవుతుందని చెప్పాలి. ప్రభుత్వం లోఉన్న పెద్ద పెద్ద నేతలే ఈ బియ్యం కేటుగాళ్ల వెనుక ఉండి నడిపిస్తూ పేరుకు పేదల బియ్యం అని ముద్ర వేసి పక్కదారిలో పరాయి రాష్ట్రాలకు తరలిస్తూ పెద్ద మొత్తం పొగుచేసుకుని పబ్బం గడుపుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అందుకే ధర్నాజి గూడెం,చాత్రాయి లో పట్టుబడిన పటమటలో పట్టుబడిన ,సింగ్ నగర్ లో పట్టుబడిన పీడి యాక్ట్ లాంటి చట్టాన్ని వాడకుండా చూసి చూడనట్లు వదిలివేస్తుండడం తో మాఫీయా గాళ్ళు ఇదంతా మాములే అన్న ధోరణినికి వచ్చేసారని పుకార్లు షికార్లు చేస్తున్నాయి.

# సమాజంలో అసమానతలు ఉండవు

మొదటిపేజీ తరువాయి
మార్గదర్శులు దత్తత తీసుకున్న కుటుంబాలకు ఏం చేస్తున్నాయో కూడా సమీక్ష చేస్తాం. 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్నది నా లక్ష్యం. అన్ని విధాలా ఆర్థికంగా పైకొచ్చిన వారు పేద కుటుంబాలను ఆదుకుంటే సమాజంలో



అసమానతలు ఉండవు.' అని సీఎం చంద్రబాబు అన్నారు. అనంతరం మార్గదర్శులకు సీఎం చంద్రబాబు శాలువాలు కప్పి సన్మానం చేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత కొన్నిరోజులుగా జనాభా పెంపుదలపై కీలక వ్యాఖ్యలు చేస్తున్న సంగతి తెలిసిందే. జనాభా పెంచాల్సిన అవసరం ఉంది అంటూ పదేపదే చెప్పుకొస్తున్నారు. తాజాగా ఈ అంశంపై సీఎం చంద్రబాబు నాయుడు మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో జనాభా పెంచాల్సిన అవసరం ఉందని...దీని కోసం ఇద్దరు పిల్లలు కంటే తక్కువ ఉంటే స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హత ప్రకటించే విషయంపై ఆలోచన చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు.

శ్రీకాకుళం జిల్లా ఎచ్చర్ల నియోజకవర్గం బుడగట్లపాలెంలో మత్స్యకారుల సేవలో పథకాన్ని ప్రారంభించన సీఎం చంద్రబాబు నాయుడు అనంతరం ప్రజావేదిక కార్యక్రమంలో మాట్లాడారు. గతంలో జనాభా నియంత్రణ కోసం ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉంటే ఎన్నికల్లో పోటీకి అనర్హత విధిస్తూ చట్టం తెచ్చానని కానీ ఇప్పుడు జనాభా పెంపు కోసం ఆ చట్టాన్ని రద్దు చేసినట్లు చెప్పుకొచ్చారు. ఇక సముద్ర తీర ప్రాంతం ద్వారా సంపద సృష్టించవచ్చని తెలిపారు. రాష్ట్రంలోని పోర్టులన్నీ పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు.

జూన్‌లో తల్లికి వందనం
ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్సిక్స్హామీలను పూర్తి చేసి తీరుతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇప్పటికే పింఛన్లు, ఉచిత గ్యాస్, మెగా డీఎస్సీ తదితర పథకాలు ప్రారంభించామని తెలిపారు. ఇప్పుడు మత్స్యకారుల సేవా పథకం ద్వారా వారి ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు తెలిపారు. జూన్లో ఎంతమంది పిల్లలు ఉన్నా వారందరికీ తల్లికి వందనం పథకం అమలు చేస్తామని వెల్లడించారు.


32 శాతం మత్స్యసంపద రాష్ట్రం నుంచి ఎగుమతి అవుతోందన్నారు. తద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి దొరుకుతోందని తెలిపారు. మత్స్యకారుల పిల్లల చదువుల బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఆరు రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేశామన్నారు. ఎచ్చెర్లలో నైపుణ్య శిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. మత్స్యకారుల జీవన ప్రమాణాల మెరుగుకు ప్రణాళిక రూపొందిస్తామని వెల్లడించారు.

# మత్స్యకారుల జీవనప్రమాణాల మెరుగుకు ప్రణాళిక రూపొందిస్తాం



మొదటిపేజీ తరువాయి
పెంచిన సంగతి తెలిసిందే.ఇందులో భాగంగా మొత్తం 1,29,178 కుటుంబాలకు రూ.20,000ల చొప్పున రూ.259 కోట్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో చంద్రబాబు జమ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా ఎచ్చర్ల నియోజకవర్గం బుడగట్లపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. అంతకుముందు చంద్రబాబు బుడగట్లపాలెంలోని కొత్తమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం మత్స్యశాఖ స్టాళ్లు పరిశీలించిన ముఖ్య మంత్రి బుడగట్లపాలెంలో మత్స్యకారులతో మాట్లాడారు.స్థానికుల సమస్యలు, పేదల కష్టాలు చూశానని సీఎం చంద్రబాబు పేర్కొన్నా రు. రాత్రివేళ మత్స్యకారులు సముద్రంలోకి వెళ్తున్నారని చెప్పారు. కొందరు బోట్ల ద్వారా జాలర్ల సగం ఆదాయం కాజేస్తున్నారని తెలిపారు. టీడీపీ ప్రభు త్వం వచ్చిన తర్వాతే జాలర్ల దశదిశ మారిం దన్నారు. మత్స్యకార గ్రామాలు ఒకే మాటపై ఉండి కట్టడిగా ఉంటా రని వివరించారు. వెనుకబడిన వర్గాల కోసం మరిన్ని కార్య క్రమాలు చేపడతామని చంద్ర బాబు వెల్లడిం చారు.'శ్రీకాకుళం జిల్లాలో తెలివితేటలు, నాయకత్వానికి కొదవ లేదు. అన్ని వనరులు ఉన్నా ఈ జిల్లా వెనుకబడి ఉంది. నదులు, సముద్ర తీరం, గనులు, హైవేలు ఎక్కువ న్నాయి. జిల్లాను బాగుచేసే వరకు మళ్లీ మళ్లీ వస్తా. మీకు అండగా ఉంటా. నేను కూడా బటన్ నొక్కవచ్చు. మీ కష్టాలు తెలుసుకునేందుకే వచ్చా. ప్రభుత్వం బాధ్యతగా ఉండాలి.. ప్రజల ఆదాయం పెంచాలి. వారి జీవనప్రమాణాలను సర్కార్ మెరుగుపర్చాలి' అని చంద్రబాబు వ్యాఖ్యా నించారు. గతంలో ఎర్రన్నాయుడు ఉద్దానం ప్రాంతానికి నీళ్లు సాధించారని చంద్రబాబు గుర్తుచేశారు. రామ్మోహన్ ఆధ్వర్యంలో భోగాపురం విమా నాశ్రయం పూర్తికాబోతోందన్నారు. వారస త్వంగా వచ్చిన పనులే చేస్తూ పేదరికంలోనే బతకాలా అని అక్కడి వారిని ప్రశ్నించారు. ఉన్న అవకాశాలను ఉపయోగించుకుని ముందుకెళ్లాలని చెప్పా రు. 555 మత్స్యకార గ్రామాలున్నా మీ గ్రామానికే వచ్చానని అన్నారు. మీ గ్రామం దశదిశ మార్చాలని కష్టసుఖాలు అర్థం చేసుకోవాలని ముఖ్య మంత్రి తెలిపారు.'ఎచ్చెర్లలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తాం. స్థానిక ఉద్యోగాలు ఈ ప్రాంత వాసులకే వచ్చేలా చర్యలు. మత్స్యకారుల జీవనప్రమాణాల మెరుగుకు ప్రణాళిక రూపొందిస్తాం. రూ.1,990 కోట్లతో 9 షిప్పింగ్ హార్బర్ల నిర్మాణం చేపడుతున్నాం. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి ఆగిపోయింది. టీడీపీ సర్కార్ ఉండి ఉంటే రూ.7 లక్షల కోట్ల సంపద పెరిగి ఉండేది. విశాఖ ప్రజల తలసరి ఆదాయం ఏపీలోనే అగ్రస్థానంలో ఉంది' అని చంద్రబాబు పేర్కొన్నారు.ప్రజల తలసరి ఆదాయం పెరగాలని చంద్రబాబు వివరిం చారు. అందరూ సమానంగా ముందుకెళ్లాలని చెప్పారు. బుడగట్లపాలెంలో ఇళ్లు లేని 18 మందికి 6 నెలల్లో ఏర్పాటు చేస్తామనని హామీ ఇచ్చారు. ప్రభుత్వం బాధ్యతగా ఉండాలని ప్రజల ఆదాయం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, కూటమి ఎమ్మెల్యేలు, తదితరులు పాల్గొన్నారు.

### ఐదు రోజులుగా మృతదేహం కోసం ఎదురుచూపులు



ప్రజాభూమి పలాస:
ఉపాధి కోసం పోలాంటి దేశానికి వెళ్లినటువంటి పలాస మండలం కైజోల గ్రామానికి చెందినటువంటి బుడత దామోదర్ (33)మృతి చెందిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది అతను ఈ నెల 21 నా మరణించినట్టు కుటుంబ సభ్యులకు సమాచారం వచ్చింది ఇప్పటికి ఐదు రోజులు గడిచిన మృతదేహం స్వగ్రామానికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బోరున వినిపిస్తున్నారు తక్షణమే అధికారులు నాయకులు స్పందించి మృతదేహం గ్రామానికి వచ్చే చర్యలు చేపట్టాలని కుటుంబ సభ్యులు బంధువులు వేడుకుంటున్నారు

## మద్యం కుంభకోణం కేసు.. మే 6 వరకు సజ్జల శ్రీధర్‌రెడ్డికి రిమాండ్

మొదటిపేజీ తరువాయి
అనంతరం ఆయనకు శనివారం ఉదయం వైద్య పరీక్షలు నిర్వహించి...ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. మే 6 వరకు అంటే 14 రోజులు ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. దీంతో సజ్జల శ్రీధర్ రెడ్డిని విజయవాడ జిల్లా జైలుకు తరలించారు.

ఏ-6 సజ్జల శ్రీధర్ రెడ్డికి రిమాండ్
ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ కేసులో ఇప్పటికే ఇద్దరు అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. మరికొందరిని సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఇదేకేసులో ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని సజ్జల శ్రీధర్‌రెడ్డిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఈనెల 25న రాత్రి హైరాబాద్ జూబ్లీహిల్స్ ప్రాంతంలో సజ్జల శ్రీధర్ రెడ్డిని సిట్ అధికారులు అరెస్ట్ చేసి విజయవాడ తరలించారు. శనివారం ఉదయం వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసు డైరీని పరిశీలించిన జడ్జి మే 6వ తేదీ వరకు రిమాండ్ విధించింది. దీంతో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు అతడిని విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. ఇప్పటి వరకు లిక్కర్ స్కాం కేసులో ఏ1గా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఏ8గా ఉన్న ఆయన తోడల్లుడు చాణక్యను అధికారులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా సజ్జల శ్రీధర్ రెడ్డి అరెస్ట్‌తో ఆ సంఖ్య మూడుకు చేరింది.

ఆ ఆలోచన సజ్జలవే.. సిట్ ఆరోపణలు ఇవే
వైసీపీ హయాంలో కొత్త లిక్కర్ పాలసీ పేరుతో నెలనెలా రూ.50 కోట్ల నుంచి రూ.60 కోట్ల వరకు అక్రమంగా ముడుపులు వసూలు చేసేందుకు కుట్ర జరిగిందని సిట్ ఆరోపిస్తుంది. ఈ కుట్రకు సంబంధించి జరిగిన సమావేశాల్లో సజ్జల శ్రీధర్‌రెడ్డి కూడా పాల్గొన్నారని సిట్ తన నివేదికలో ఆరోపించింది. మద్యం సరఫరా ఆర్డర్లను అడ్డుపెట్టుకుని ముడుపులు వసూలు చేయొచ్చు అనే ఆలోచన సజ్జల శ్రీధర్ రెడ్డిదేనని సిట్ ఇప్పటికే గుర్తించింది.సజ్జల శ్రీధర్ రెడ్డితోపాటు ఎంపీ మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి, సత్యప్రసాద్‌లు పాల్గొన్నట్లు కేసు దర్యాప్తులో భాగంగా సిట్ వెల్లడించింది.

రూ.60 కోట్ల మేర డబ్బు రూటింగ్
ఏ-6 సజ్జల శ్రీధర్‌రెడ్డికి చెందిన ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్, సన్‌హోక్ ల్యాబ్స్, డీకార్ట్ లాజిస్టిక్స్ మధ్య రూ.60 కోట్ల రూపాయల మేర డబ్బు రూటింగ్ జరిగింది అని సిట్ ఆరోపిస్తోంది. డీకార్ట్ లాజిస్టిక్స్ నుంచి ఎంపీ మిథున్‌రెడ్డి కుటుంబానికి చెందిన పీఎల్‌ఆర్ ప్రాజెక్ట్స్ ఖాతాలోకి రూ.5 కోట్లు జమ అయ్యాయని... ఈ అనుమానాస్పద లావాదేవీల్లో సజ్జల శ్రీధర్‌రెడ్డి ప్రమేయముంది అని సిట్ ఆరోపిస్తోంది. ఈ క్రమంలోనే సజ్జల శ్రీధర్ రెడ్డిని సిట్ అదుపులోకి తీసుకుందని తెలుస్తోంది.

## వినడం, ప్రేమించడం నేర్చుకున్నా: రాహుల్ గాంధీ

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇటీవల తాను చేపట్టిన సుదీర్ఘ పాదయాత్ర ద్వారా నేర్చుకున్న కీలక పాఠాలను పంచుకున్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రజల మాటలు వినడం కంటే మాట్లాడటానికే ప్రాధాన్యత ఇచ్చానని, కానీ యాత్ర సమయంలో అసలైన 'వినడం' అంటే ఏమిటో నేర్చుకున్నానని ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. యాత్రలో ప్రజలతో మమేకమైనప్పుడు, వారి సమస్యలను, భావాలను లోతుగా అర్థం చేసుకునే ప్రయత్నం చేశానని తెలిపారు.యాత్ర ప్రారంభంలో తన మనసులో సంభాషణలు కొనసాగుతూ ఉండేవని, కానీ క్రమేణా పూర్తిగా నిశ్శబ్దంగా మారి ఎదుటివారు చెప్పేది మాత్రమే వినడం అలవాటైందని రాహుల్ వివరించారు. ఈ క్రమంలో ఒక మహిళ తనను కలిసి, తన భర్త తనను కొడుతున్నాడని, ఆ విషయం తాను తెలుసుకోవాలన్నదే ఆమె ఉద్దేశమని చెప్పిన సంఘటనను గుర్తు చేసుకున్నారు. ఆమె బాధను విన్న తర్వాత, ఆమెలో భయం పోయి ప్రశాంతత కనిపించిందని, కేవలం వినడం ద్వారానే ఎంతో మార్పు తీసుకురావచ్చని గ్రహించానని అన్నారు. ప్రజలు చెప్పేది వినడం అనేది ఎంతో ముఖ్యమని, తాము తీసుకోగల చర్యల కన్నా ఇది శక్తివంతమైనదని తాను భావిస్తున్నట్లు తెలిపారు.ప్రతిపక్షాలు ప్రజల మాటలను వినడానికి సిద్ధంగా లేవని, వారికి అన్ని సమాధానాలు ముందే తెలుసని భావిస్తారని రాహుల్ విమర్శించారు. ఆధునిక కమ్యూనికేషన్ సాధనాలు ఎన్ని ఉన్నా, రాజకీయ నాయకులుగా ప్రజల గొంతును లోతుగా వినడంలో విఫలమవుతున్నామని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఖాళీని తాము భర్తీ చేయగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.

అంతేకాకుండా, 2004 నుంచి రాజకీయాల్లో ఉన్నప్పటికీ, ప్రజల పట్ల 'ప్రేమ', 'ఆప్యాయత' వంటి పదాలను తాను ఎప్పుడూ బహిరంగంగా వ్యక్తం చేయలేదని రాహుల్ అంగీకరించారు. యాత్రలో ఈ పదాలను ఉపయోగించడం ప్రారంభించాక, ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చిందని, వారు కూడా తన పట్ల ప్రేమను వ్యక్తం చేయడం మొదలుపెట్టారని అన్నా రు. విధానాలు, భవిష్యత్తు ప్రణాళికల ద్వారా కాకుండా, ప్రేమ, ఆప్యాయతల ద్వారా ప్రజల తో నేరుగా, తక్షణమే కనెక్ట్ అవ్వడం సాధ్యమని తాను నమ్ముతున్నట్లు తెలిపారు. 'ద్వేషం బజారులో ప్రేమ దుకాణం' (నఫ్రత్ కే బజార్ మే మొహబ్బత్ కీ దుకాన్) అనే నినాదం వెనుక ఉన్న ఉద్దేశ్యం కూడా ఇదేనని, ఎంత ద్వేషం ప్రచారం చేసినా, దానికి ప్రేమ, ఆప్యాయతలతోనే అత్యంత శక్తివంతంగా బదులివ్వగలమని ఆయన స్పష్టం చేశారు. ఈ మార్పు తన రాజ కీయాలను, ప్రజలతో తన సంబంధాన్ని సులభతరం చేసిందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## గత ఐదేళ్లు జగన్ తుగ్లక్ పాలన సాగించారు

మొదటిపేజీ తరువాయి
రానున్న 50 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకొని ఇంటర్ నేషనల్ ఎయిర్‌పోర్టు , స్పోర్ట్ సిటీని ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు భావించారని తెలిపారు. అందుకు ఎనిమిది వేల ఎకరాల భూమి అవసరమవుతుందని వివరించారు. అమరావతి నిర్మాణానికి మరికొంత భూమి అవసరమని ఇందుకోసం ల్యాండ్ అక్విజేషన్, ల్యాండ్ పూలింగ్ విషయంలో భూయజమానులతో చర్చిస్తున్నామని నారాయణ వెల్లడించారు.

## అప్పటిలా కాదు... ఇప్పుడు ప్రతి గ్రామంలో మనం ఉన్నాం

మొదటిపేజీ తరువాయి
ఇప్పుడు ప్రతి గ్రామంలో మన పార్టీ ఉంది. వాళ్లు ఎన్ని కేసులు పెడితే ప్రజలు అంత తీవ్రంగా స్పందిస్తారు. నన్ను మరోసారి జైలుకు పంపినంత మాత్రాన ప్రజా వ్యతిరేకతను అణచివేయలేరు" అని అన్నారు. గతంలో అక్రమాస్తుల కేసులో తనను అన్యాయంగా ఇరికించి జైలుకు పంపినా, ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి అఖండ విజయాన్ని అందించారని జగన్ గుర్తుచేశారు. అదే విధంగా, ఇప్పుడు కూడా ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎన్ని కేసులు బనాయించినా ప్రజల మద్దతు తమకే ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు ఎదురైనా ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని జగన్ ఈ సమావేశం ద్వారా సంకేతాలు పంపారు. ప్రభుత్వ చర్యల వల్ల ప్రజల్లో వ్యతిరేకత పెరిగి, అది అంతిమంగా తమ పార్టీకే లాభిస్తుందని అభిప్రాయపడ్డారు.

## భారత్ సమ్మిట్ లో తెలంగాణ ప్రగతిపై సమగ్ర నివేదన

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
భారత్ సమ్మిట్ వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ ప్రభుత్వ ప్రాధాన్యతలు, చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలపై కీలక ప్రసంగం చేశారు. తమ ప్రభుత్వానికి రైతులు, మహిళలు, యువత అత్యంత ముఖ్యమైన భాగస్వాములని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలన్నదే తమ లక్ష్య మని, 'తెలంగాణ రైజింగ్' పేరిట రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు.
రైతులు, యువతకు అండగా..తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయానికి పెద్దపీట వేసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధరతో పాటు, వరి క్వింటాల్‌కు అదనంగా రూ.500 బోనస్ అందిస్తున్నామని, దీనివల్ల రైతులు లాభాలు ఆర్జిస్తున్నారని చెప్పారు. రైతు బీమాతో పాటు పంటల బీమా ద్వారా కూడా కర్షకులకు భరోసా కల్పిస్తున్నామన్నారు. యువత విద్య, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారించా మని, నైపుణ్యాలు లేని యువత కోసం 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని ప్రారంభించామని తెలిపారు. తాము బాధ్యతలు స్వీకరించిన తొలి ఏడాదిలోనే 60,000 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని, స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు ఐదు లక్షల మంది యువతకు లబ్ధి చేకూరేలా 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రారంభించామని వివరించారు.తెలంగాణ సంస్కృతిలో మహిళలకు సమానత్వం, గౌరవం ఇస్తామని సీఎం ఉద్ఘాటించారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో పురుషులతో సమానంగా మహిళలు పోరాడారని గుర్తుచేశారు. తమ ప్రభుత్వానికి మహిళలు అత్యంత ముఖ్యమని, రాష్ట్రంలో 67 లక్షల మంది సభ్యులతో మహిళా స్వయం సహాయక సంఘాలు బలంగా ఉన్నా యని తెలిపారు. కోటి మంది మహిళలను విజయవంతమైన వ్యాపారవేత్తలుగా, కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమని వివరించారు. సౌర విద్యుత్ ప్లాంట్లు, ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకుల యాజమాన్యాన్ని మహిళలకు అప్పగించామని, ప్రీమియం రిటైల్ అవుట్‌లెట్లలో వారికి దుకాణాలు కేటాయించామని చెప్పారు. మహిళల సౌర విద్యుత్ కంపెనీల నుంచి వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు డిస్కంలు ఒప్పందాలు చేసుకున్నాయని, 600 బస్సుల నిర్వహణ బాధ్యత మహిళలకే ఇచ్చామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తొలి ఏడాదిలోనే 4.50 లక్షల కుటుంబాలకు రూ.22,000 కోట్లు అందించామని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కోసం 15 నెలల్లో రూ.5,000 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. గ్యాస్ సిలిండర్‌పై రూ.500 రాయితీ ఇస్తున్నామని కూడా తెలిపారు.విద్య, వైద్యం తమ ప్రభుత్వ ప్రాధాన్యతలని సీఎం స్పష్టం చేశారు. రూ.10 లక్షల వరకు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరించే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తున్నామని, సీఎం సహాయ నిధి ద్వారా ఏడాదిలో రూ.1,000 కోట్లు ఆరోగ్య సంరక్షణకు అందించామని తెలిపారు. కాలుష్య కాసారంగా మారిన 55 కిలోమీటర్ల మూసీ నదికి పునరుజ్జీవం కల్పిస్తున్నామని, భవిష్యత్తులో ఇది నగరానికే ప్రధాన ఆకర్షణగా మారుతుందని, వేల ఉద్యోగాలు సృష్టిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మార్చేందుకు రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ సహా అనేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చేపడుతున్నామని వివరించారు.దాదాపు వందేళ్ల తర్వాత కుల గణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణ అని సీఎం గర్వంగా ప్రకటించారు. బీసీల సాధికారత తమ ప్రభుత్వ విధానమని, దళితుల చిరకాల డిమాండ్ అయిన ఎస్సీ కోటా వర్గీకరణను అమలు చేశామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో థర్డ్ జెండర్‌ను నియమించిన తొలి ప్రభుత్వం కూడా తమదేనని, వారిని ఇతర శాఖల్లోకి కూడా తీసుకుంటామని చెప్పారు. పారదర్శక పాలన కోసం ప్రతి వారం 'ప్రజావాణి' నిర్వహిస్తున్నామని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరిస్తున్నామని తెలిపారు.

## నాడు ఐ పి ఎస్ .. నేడు ఐ ఏ ఎస్
## శ్రీకాకుళం జిల్లా సివిల్స్ లో 15వ ర్యాంకు సాధించిన బాన్న వెంకటేష్

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాకుళం



శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం అల్లాడపేట గ్రామానికి చెందిన బాన్న వెంకటేష్ 2023 సివిల్ సర్వీస్ 467 ర్యాంక్ సాధించి ఐ పి ఎస్ కు ఎంపికై ప్రస్తుతం హైదరాబాద్లో శిక్షణ పొందుతున్నాడు. ఐతే ఐఏఎస్ కావాలనే సంకల్పంతో వెంకటేశ్ మరల సివిల్స్ పరీక్షలు రాశాడు. మంగళవారం విడుదలైన సివిల్స్ ఫలితాల్లో 15వ ర్యాంక్ తో ఐఏఎస్ సాధించాడు. దీంతో వెంకటేశ్ తల్లిదండ్రులు చంద్రావు, రోహిణి అనందం వ్యక్తం చేశారు. వెంకటేష్ ని మండలంలో పలువురు ప్రముఖులు బంధువులు స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.

## విశాఖ యువ కుడు అద్భుతం: ట్రైలర్ మేకింగ్ లో దేశంలో 6 వ స్థానం
## తెలుగు రాష్ట్రా ల నుంచి ఒకే ఒక్కడు-30 న ముంబయి లో అవార్డు స్వీకరణ
## భారత్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహణ

ప్రజా భూమి విశాఖ



వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ మే ఒకటి నుంచి నాలుగు వరకు ముంబాయిలో జరగనుంది ఈ సదస్సుని మినిస్ట్రీ ఆఫ్ బ్రాడ్కాస్టింగ్ నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా వివిధ కేటగిరీల్లో పోటీలు నిర్వహించారు ఈ పోటీల్లో భాగంగా ట్రైలర్ మేకింగ్ క్యాటగిరిలో విశాఖకు చెందిన నిష్ఠల అన్వేష్ టాప్ 20 లో ఆరో స్థానాన్ని దక్కించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం వి జె ఎఫ్ ప్రెస్ క్లబ్ లో జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అధ్యక్షతన జరిగిన అభినందన సభలో అన్వేష్ మాట్లాడుతూ యూట్యూబర్లు, కంటెంట్ క్రియేటర్స్ ను ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు ముఖ్యంగా సినీ పరిశ్రమలో ప్రముఖులతో సినీ పరిశ్రమపై ఆసక్తి ఉన్న ఔత్సాహిక కళాకారులకు సాంకేతిక నిపుణులకు కలిపేందుకు వీలుగా ఈ వేదిక ఉపయోగపడుతుందన్నారు గన్స్ అండ్ గులాబీ అనే వెబ్ సిరీస్ కు తాను ట్రైలర్ రూపొందించానని దానికిగాను ఆరవ స్థానం దక్కిందన్నారు.. ఈ నెల 30 న ముంబయి లో అవార్డు లు ప్రధాన ము చేస్తా రన్నారు.. ఈ వేదికను తాను సద్వినియోగపరచుకుంటానని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు ఈ ఏడాది నుంచి ప్రతి ఏటా ఈ కార్యక్రమం భారత ప్రభుత్వం నిర్వహిస్తుందని ఔత్సాహికులు అందరూ ఈ వేదికను వినియోగించుకోవాలని ఆకాంక్షించారు కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ మన మిత్రుడు, సీనియర్ జర్నలిస్టు మణిశర్మ తనయుడు అన్వేష్ ఈ ఘనత సాధించడం మన జర్నలిస్ట్ కుటుంబాల అందరికీ గర్వకారణం అన్నారు ప్రపంచవ్యాప్తంగా నాలుగు వేల ఎంట్రీలు వస్తే అన్వేష్ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒక్కడే కావడం అలాగే దక్షిణాది రాష్ట్రాల్లో ముగ్గురిలో ఒకడు కావడం, సదస్సు ఎంపిక కావడం, ఈ ఘనత సాధించడం విశాఖకే గర్వకారణం అన్నారు.. సదస్సు నుంచి తిరిగి వచ్చిన తర్వాత తానే స్వయంగా మరో అభినందన సభ ఏర్పాటు చేస్తానని చెప్పారు కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ పాత్రికేయులు మణిశర్మ మాట్లాడుతూ నా కొడుకు అన్వేష్ కి ఇది ఒక మంచి అవకాశం అని విధిగా తన లక్ష్యం సాధించేందుకు ఈ సదస్సును వినియోగించుకోవాలని అభిప్రాయపడ్డారు ఈ ఈ పోటీల్లో ఈ సినిమా ట్రైలర్ మేకింగ్ క్యాటగిరీని ఐ ఎన్ పి ఆర్ నెట్ ఫిక్స్ తో సంయుక్తంగా నిర్వహించిందని అన్వేష్ సాధించిన ఘనత మేరకు నెట్ ఫ్లిక్స్ కు ఆథరైజ్ ఎడిటర్ సర్టిఫికెట్ దక్కుతుందని పేర్కొన్నారు కార్యక్రమంలో పాల్గొన్న అన్వేష్ కుటుంబ మిత్రులు అధికారుల రవి శాస్త్రి మాట్లాడుతూ చిన్నతనం నుంచే అన్వేష్ తనకు తెలుసని డ్రాయింగ్ పై ఉన్న మక్కువ కారణంగా తన తండ్రి మణిశర్మ గుర్తించి మల్టీ మీడియా కోర్స్ లో చేర్పించడం జరిగిందన్నారు తల్లిదండ్రులు పిల్లల అభీష్టం మేరకు నడుచుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు కార్యక్రమంలో దీపక్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలో దళితులపై దాడిని ఖండించండి


ప్రజా భూమి విశాఖ




కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం మల్లామ్ గ్రామంలో దళితుల బహిష్కరణ ను నిరసిస్తూ విశాఖ జిల్లా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో శనివారం నాడు ఎల్ఐసి బిల్డింగ్ దరి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు వై రాజు మాట్లాడుతూ సాక్షాత్ గబ్బర్ సింగ్ నియోజకవర్గంలోనే ఎంత ఘోరం జరగడం సిగ్గుచేటు అని అన్నారు. ఘటన జరిగి ఇన్ని రోజులైనా కనీసం స్పందించకపోవడం పవన్ కళ్యాణ్ దళిత వ్యతిరేకతను తేటతెల్లమ్ చేస్తుందని అన్నారు. స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్న భారతదేశంలో దళితులపై వివక్ష అలాగే కొనసాగుతుందని, దళితులకు అండగా రాజ్యాంగంలో పేర్కొన్న మౌలిక అంశాలకు తూట్లు పొడుస్తూ సవరణలు చేస్తున్నారని, రాజ్యాంగాన్ని మార్చి మనువాదాన్ని తీసుకురావాలని కంకణం కట్టుకున్న బిజెపి ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వం వంత పాడడం సోచనీయమని అన్నారు. ఇటీవల వక్ఫ్ బోర్డ్ చట్టంలో సవరణలు చేయడానికి ప్రయత్నించడాన్ని భారతదేశ ప్రజలందరూ ఏకొన్ముఖంగా తిరస్కరించారని గుర్తు చేశారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టకుంటే ప్రజలు ఆందోళన బాట పడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, ఎర్రి బాబు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలసీలతో పైకొచ్చిన వారు పేదలకు చేయూతనివ్వాలి
### -సీఎం చంద్రబాబు నాయుడు

ప్రజా భూమి ప్రతినిధిఎచ్చెర్ల,



ప్రభుత్వ పాలసీలతో ఆర్థికంగా పైకొచ్చిన వారు సమాజంలోని పేదలకు చేయూతనిచ్చి అన్ని విధాలా వారిని అభివృద్ధి చేసేలా చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల నియోజకవర్గం, బుడగట్లపాలెంలో మత్స్యకారుల సేవలో పథకాన్ని శనివారం ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం ప్రజావేదిక సభలో జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. 'రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలి. పేదలకు ప్రభుత్వ పథకాలు అందివ్వడమే కాకుండా మార్గదర్శుల ద్వారా సాయం అందించి అన్ని విధాలా పైకి తీసుకొచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. మార్గదర్శులు దత్తత తీసుకున్న కుటుంబాలకు ఏం చేస్తున్నాయో కూడా సమీక్ష చేస్తాం. 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్నది నా లక్ష్యం. అన్ని విధాలా ఆర్థికంగా పైకొచ్చిన వారు పేద కుటుంబాలను ఆదుకుంటే సమాజంలో అసమానతలు ఉండవు.' అని సీఎం చంద్రబాబు అన్నారు. అనంతరం మార్గదర్శులకు సీఎం చంద్రబాబు శాలువాలు కప్పి సన్మానం చేశారు.

బంగారు కుటుంబానికి ఎంపికైన వారు మాట్లాడుతూ....

అలుపు లచ్చమ్మ : నా భర్త ఉపాధి కోసం గుజరాత్ వెళ్లారు. నేను ఇంటి వద్దే ఉంటూ పిల్లల్ని చూసుకుంటాను. మాది పేద కుటుంబం.

సూరాడ అప్పన్న : మా అమ్మనాన్న లేరు. మా అక్కకు 15 ఏళ్ల క్రితం పెళ్లైంది. కానీ రెండేళ్లకే మానసిక సమస్యను ఎదుర్కోవడం వల్ల ఆమెను భర్త వదిలేశారు. ప్రస్తుతం ఆమె, పిల్లలు మా వద్దే ఉంటున్నారు. నా భార్య బీఎస్సీ కంప్యూటర్ చేసింది. నేను, నా తమ్ముడు వేటకు వెళ్లి మా కుటుంబాన్ని పోషించుకుంటున్నాం. 8 మందిమి కలిసి ఒకింట్లో ఉంటున్నాం. మా అక్కకు పెన్షన్ ఇప్పించింది.

సీఎం : మీ సోదరికి వెంటనే పింఛన్ అందిస్తాం. ఇల్లు నిర్మిస్తాం.

మార్గదర్శులు మాట్లాడుతూ....

గురిపూడి శ్రీరామ మూర్తి : నేను ఉపాధ్యాయుడిగా పని చేసి రిటైర్డ్ అయ్యాను. ఈ ప్రాంతంలో డిగ్రీ, పీజీ, డిప్లమో, అగ్రికల్చర్, వెటర్నరీ కోర్సులతో కాలేజీ పెట్టాం. రాష్ట్ర ప్రగతిలో ప్రజల భాగస్వామ్యం పెరిగితే మరింత అభివృద్ధి చెందుతుందని సీఎం చంద్రబాబు ఆలోచన. నేను 25 కుటుంబాలను దత్తత తీసుకుంటాను. అప్పన్న ఇంట్లో కంప్యూటర్ ఏర్పాటు చేసి ఆయన భార్యకు నైపుణ్యం పెంచి మా వ్యవసాయ కళాశాలలో కంప్యూటర్ ఆపరేటర్గా, ప్రోగ్రామర్గా అవకాశం కల్పిస్తాం. వారి పిల్లలను మా కాలేజీలో ఉచితంగా చదివిస్తాం.

పీవీఎస్ రామ్మోహన్ : నేను కూడా సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చాను. 1995-2004 మధ్య సీఎం చంద్రబాబు ఐటీ స్కిల్ డెవలెప్మెంట్ కార్యక్రమం చేపట్టారు. మేము అబ్రాడ్లో కంపెనీ పెట్టాం. 2018లో పైడి భీమవరంలో హెల్త్ కేర్ ఇండస్ట్రీ పెట్టాం. కోవిడ్ సమయంలో మా పరిశ్రమ ద్వారా ఆక్సిజన్ అందించాం. చంద్రబాబుకు మేం రుణపడి ఉన్నాం. మా పరిశ్రమ తరపున లచ్చమ్మ కుటుంబానికి సాయం అందించడంతో పాటు 20 కుటుంబాలను దత్తత తీసుకుంటాం. మత్స్యకారులకు టూల్ కిట్స్, బోట్స్, వారి పిల్లలకు చదవును అందించడంతో పాటు స్కాలర్ షిప్స్ అందిస్తాం.

## కాకినాడ యాంకరేజ్ పోర్టును సందర్శించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి..

**రాష్ట్రంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్ లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**
**మత్స్యకారుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని వారి జీవన భృతి రూ. 20 వేల పెంచాం**
**ముఖ్యమంత్రి సూచన మేరకు రాష్ట్రంలో రోడ్లను గుంతల రహితంగా తీర్చిదిద్దాం**



రాష్ట్రంలోని సువిశాలమైన తీర ప్రాంతం, సహజ వనరులను సమర్ధవంతంగా వినయోగించుకునే విధంగా పోర్టులు %డ% ఫిషింగ్ హార్బర్లను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు.. నేడు కాకినాడ యాంకరేజ్ పోర్టును అధికారులతో కలిసి సందర్శించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.. అనంతరం యాంకరేజ్ పోర్టు నుంచి బార్జిలోకి లోడింగ్ ప్రక్రియను మారిటైమ్ బోర్డు, పోర్టు అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. అనంతరం కాకినాడ సీ పోర్టు (%ఎంజాశ్రీ%) ను సందర్శించి మంత్రి మీడియాతో మాట్లాడటం జరిగింది..

మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కాకినాడలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి పనులను పర్యవేక్షించేందుకు రావడం జరిగిందన్నారు... కాకినాడ గేట్ వే పోర్టు లిమిటెడ్ 2018 లో ఎంవోయూ చేసుకోవడం జరిగింది. ఈ ప్రాజెక్టు ద్వారా 3 బెర్త్ ల నిర్మాణం కూడా పూర్తి చేయడం జరిగింది.. వీటిలో ఒక బెర్త్ ను బొగ్గు కొరకు, మిగిలిన 2 బెర్త్ ల ద్వారా ఇతర అవసరాలు తీర్చుకోవడం కోసం ఉపయోగించుకుంటున్నమన్నారు.. 2022 లో ఈ ప్రాజెక్టు ప్రారంభం కాగా, ఇప్పటి వరకు 16 మిలియన్ మెట్రిక్ టన్నులు ఎగుమతులు చేస్తున్నారు.. 2026 లక్ష్యంగా పెట్టుకుని ఈ పోర్టు అభివృద్ధి పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రచించుకోవాలని వారిని ఆదేశించడం జరిగిందన్నారు.

ఈ పోర్టులో అరబిందో ఇన్ ఫ్రా 74 శాతం మరియు 26 శాతం జీఎం ఆర్ వాటా ఉందని.. దీనిలో ప్రభుత్వం రెవెన్యూ షేర్ వాటా 2.7 శాతం తీసుకోవడం జరుగుతోంది.. 31 నుంచి 40 సంవత్సరాలకు 5.4 రెవెన్యూ వాటానూ, 40 నుంచి 50 సంవత్సరాల వరకు 10.80 శాతం రెవెన్యూ షేర్ ప్రభుత్వానికి వస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు మొత్తం విలువ రూ.2,621 కోట్లు.. ఇప్పటికే 28 శాతం పనులు పూర్తి చేశారు.. మిగిలిన పనులు జూన్ 2026 పూర్తి చేయాలని ఒప్పందంలో ఉందన్నారు. భూసేకరణ వంటి కొన్ని సమస్యలు ఉన్నాయి.. వీటిని ఆర్డీవో, మారిటైమ్ బోర్డు సీఈవోలు త్వరితగతిన పరిష్కరించే ప్రయత్నం చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.. తద్వారా ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేస్తామని తెలియజేయడం జరుగుతోందన్నారు.

కాకినాడ యాంకరేజ్ పోర్టు :

కాకినాడ యాంకరేజ్ పోర్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్నాం.. హ్యాండ్లింగ్ సామర్థ్యం 4.%వీమీ% గా ఉంది.. గత ఏడాది 3.88 %వీమీ% బియ్యం ఎగుమతులు చేయడం జరిగింది. 2023 %-% 24 ఆర్థిక సంవత్సరానికి ఈ పోర్టు ద్వారా రూ. 61 కోట్లు ఆదాయం వస్తే, నేడు మరో రూ. 7 కోట్లు పెరిగి.. ఈ 2024 %-% 25 ఆర్థిక సంవత్సరంలో 68 కోట్లు ఆదాయం ఆర్జించడం జరిగిందన్నారు..

1993 లో రూ. 293 కోట్లతో కాకినాడ డీప్ వాటర్ పోర్టు ప్రారంభించడం జరిగింది.. ఇందులో 3 బెర్త్ లున్నాయి.. 1998 లో ఈ పోర్టు ఆఫరేషన్ లోకి వచ్చింది. ఈ పోర్టు హ్యాండ్లిగ్ సామర్థ్యం 26 %వీమీ%.. ఇందులో %-%11 బెర్త్ లు ఉన్నాయి.. దీనిలో ప్రభుత్వం వాటా 22 % గా తీసుకోవడం జరుగుతోంది. ఈ పోర్టు ద్వారా ఎరువులు, ఆయిల్, షుగర్ వంటి ఎగుమతులు జరుగుతున్నాయి..

ఉప్పాడ ఫిషింగ్ హార్బర్

గతంలో 2018 లో టీడీపీ అధికారంలో ఉండగా చంద్రబాబునాయుడు ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ ను రూ. 361 కోట్లతో ప్రారంభించడం జరిగింది.. గత 5 ఏళ్ల కాలంలో ఈ హార్బర్ నిర్మాణంలో అనేక సమస్యలు సృష్టించి, వైసీపీ ప్రభుత్వానికి సంబంధించిన కాంట్రాక్టర్ పనులు సకాలంలో పూర్తి చేయకపోతే, నేడు వ్యక్తిగతంగా సబ్ కాంట్రాక్టర్ తో మాట్లాడి పనులు ముందుకు తీసుకెళ్తున్నాం.. గత ప్రభుత్వం నుంచి పనులు చేస్తున్న కొంతమంది కాంట్రాక్టర్లు ఇప్పటికీ పనుల్లో అలసత్వం వహిస్తున్నారని.. ఆయా పనులకు సంబంధించి పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 5 నెలల కాలంలో పూర్తి చేసి, బెర్త్ లను మత్స్యకారులకు అంకితం చేయనున్నాం.. ఈ హార్బర్ కు సంబంధించి చిన్నచిన్న సమస్యలు ఉన్నాయి.. వాటిని కూడా త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు.. ముఖ్యంగా స్థానికంగా మత్స్యకారుల సమస్యలను నా దృష్టికి తీసుకురావడం జరిగింది.. వాటిని కూడా త్వరలో పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు..

ఫిషింగ్ బోర్డ్ ప్యాకేజింగ్ లో సమస్యలు తలెత్తి ప్రమాదాలు జరగకుండా భవిష్యత్తులో తగిన జాగ్రత్తలు తీసుకుని వాటిని పరిష్కరిస్తామన్నారు.. మత్స్యకారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వేట నిషేధ కాలంలో ఇచ్చే భృతిని రూ. 20 వేలకు పెంచడం జరిగిందన్నారు.. త్వరలో మొత్తంగా పోర్టులు, ఫిషింగ్ హార్బర్ లకు సంబంధించిన పెండింగ్ పనులు, భూసేకరణ పూర్తి చేసి త్వరితగతిన నిర్మాణం చేపడతామన్నారు..అలాగే మా ఆర్ %డ% బీ శాఖకు సంబంధించి.. పోర్టులతో రైల్వే, నేషనల్ హైవే ప్రాజెక్టుల అనుసంధానంకు సంబంధించి కొన్ని సమస్యలు ఉన్నాయి.. వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.

రాష్ట్రంలోని రహదారులను గుంతల రహితంగా తీర్చిదిద్దాం

గత 5 ఏళ్లుగా ఆర్ %డ% బీ శాఖలో వైసీపీ ప్రభుత్వం చేసిన పాపాల వల్ల దాదాపు 22 వేల కి.మీ రహదారులు పూర్తిగా ధ్వంసమయ్యాయని, గౌరవ ముఖ్యమంత్రి సూచనల మేరకు రూ. 1061 కోట్ల గుంతల రహితంగా రాష్ట్రంలో రహదారులను తీర్చిదిద్దడం జరిగిందన్నారు.. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం, ఆర్ %డ% బీ శాఖ అధికారులు మెరుగ్గా పనిచేయడంతో నేడు రోడ్లపై ప్రజలు సంతోషంగా ప్రయాణీస్తున్నారని తెలిపారు. మిగిలిన రోడ్లకు సంబంధించి పీపీపీ మోడల్ కింద అభివృద్ధి చేస్తామని తెలిపారు. సీ కేటగిరీ కింద రోడ్లను అభివృద్ధి చేయడానికి మరో రూ. 1000 కోట్లు కేటాయించాల్సిందిగా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.. త్వరలో ఆయా జిల్లాల్లో ఆర్ %డ% బీ శాఖ పెండింగ్ రహదారులను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరావు, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, మారిటైమ్ బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య, మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్, మారిటైమ్ బోర్డ్ సీఈవో ప్రవీణ్ ఆదిత్య, ఇతర ఉన్నతాధికారులు తదితరులు ఉన్నారు..

## ఉర్సా'కు భూ కేటాయింపుల వెనుక నారా లోకేష్:పుత్తా శివశంకర్‌రెడ్డి

**ప్రజాభుమిప్రతినిధి,తాడేపల్లి:**

ఉర్సా కంపెనీకి అప్పనంగా భూ కేటాయింపు వెనక మంత్రి నారా లోకేష్ ప్రమేయం ఉందని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్‌రెడ్డి ఆక్షేపించారు. అందుకే కంపెనీ రిజిస్ట్రేషన్ తర్వాత కేవలం 40 రోజుల్లోనే అంత విలువైన భూమిని అంత తక్కువకు ఇచ్చారని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన గుర్తు చేశారు.

ప్రెస్‌మీట్‌లో పుత్తా శివశంకర్‌రెడ్డి ఇంకా ఏం మాట్లాడారంటే..:

**స్కీములేవు.. అన్నీ స్కాములే:**

కూటమి పాలనలో ప్రజలకు ఇస్తామన్న స్కీములు అమలవడం లేదు కానీ.. ల్యాండ్, శాండ్, వైన్, మైన్‌తో పాటు, రాజధాని అమరావతి పనుల్లో మాత్రం స్కాములు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ప్రభుత్వ పెద్దలకు వారి సన్నిహితులకు టీ కప్పు రేటు కన్నా తక్కువకి భూములు అడ్డగోలుగా కట్టబెడుతున్నారు. గతంలో ఉమ్మడి ఏపీలో హైటెక్‌సిటీ చుట్టుపక్కల భూములను తన వారికి రాసిచ్చినట్టుగానే ఏపీలో అదే విధంగా దోచేయాలని పథక రచన చేశారు. అమరావతిలో కేవలం అయిదు జీ ప్లస్ వన్ బిల్డింగు కాంట్రాక్టులు కట్టబెట్టి తద్వారా కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు తీసుకుని, హైదరాబాద్‌లో ఇంద్ర భవనం, మంగళగిరిలో పార్టీ కార్యాలయం నిర్మించుకున్నారు.

**'ఉర్సా'కు భూకేటాయింపు. ఇదీ క్రమం:** ఉర్సా కంపెనీ తొలుత గత ఏడాది సెప్టెంబరు 27న అమెరికాలో రిజిస్టర్ అయింది. అక్టోబరు 25న మంత్రి నారా లోకేష్ అమెరికాకు పయనమయ్యారు. అమెరికాలో మంత్రి లోకేష్‌ను ఉర్సా ప్రతినిధులు కలిశారు. ఆ తర్వాత ఈ ఏడాది ఫిబ్రవరి 12న హైదరాబాద్‌లో ఉర్సా ప్రారంభం కాగా, వారం రోజుల తర్వాత.. అంటే ఫిబ్రవరి 19న ఉర్సా ఇండియా విభాగం రిజిస్టర్ అయింది. అనంతరం ఈనెల 10వ తేదీన సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. అందులో ఉర్సా కంపెనీకి భూకేటాయింపుపై చర్చ జరగ్గా, 5 రోజుల తర్వాత.. అంటే ఈనెల 15న జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఉర్సాకు భూకేటాయింపుపై నిర్ణయం తీసుకున్నారు. ఎకరా కేవలం 99 పైసల చొప్పున, మొత్తం రూ.3 వేల కోట్ల విలువైన 60 ఎకరాల భూమిని విశాఖలో ఉర్సా కంపెనీకి ఇవ్వాలని క్యాబినెట్ తీర్మానించింది. కాగా, నాలుగు రోజుల తర్వాత.. అంటే ఈనెల 19న ఈ అక్రమ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

**రూ.10 లక్షల పెట్టుబడి. రూ.3 వేల కోట్ల భూమి:**

ఉర్సా కంపెనీని ఈ ఏడాది ఫిబ్రవరి 12, హైదరాబాద్‌లో ఒక చిన్న అపార్ట్‌మెంట్‌లోని డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్‌లో మొదలుపెట్టారు. చివరకు ఈ కంపెనీ కరెంట్ కనెక్షన్ కూడా డొమిస్టిక్ పర్పస్ మీదనే తీసుకున్నారు. సతీష్ అబ్బూరి, కౌశిక్ అనే వ్యక్తులు పార్టనర్స్‌గా కేవలం 10 లక్షల పెట్టుబడితో ఈ కంపెనీని మొదలుపెట్టారు. ప్రభుత్వం నుంచి అర సెంట్ భూమి కూడా పొందే అర్హత లేని కంపెనీకి చంద్రబాబు ఏకంగా రూ.3 వేల కోట్ల విలువైన 60 ఎకరాల భూమి కట్టబెట్టారు.

**మెరుపు వేగంతో అన్నీ..:**ఎక్కడైనా కంపెనీలకు భూములు కేటాయించాలంటే, వాటికి ఆ అర్హత ఉందా? అనే విషయాన్ని డీపీఆర్ ద్వారా ఎస్ఐపీబీ, ఎస్ఐపీసీ సమీక్షిస్తాయి. అలాగే ఆ కంపెనీ చరిత్రను పరిశీలిస్తారు. కానీ, ఇక్కడ అవేవీ జరగలేదు. కంపెనీ రిజిస్టర్ అయిన 40 రోజుల్లోనే విశాఖలో రూ.3 వేల కోట్ల విలువైన 59.65 ఎకరాల భూమిని, ఎకరం కేవలం 99 పైసల చొప్పున కట్టబెట్టాలని నిర్ణయించారు. అంటే దీని వెనక మతలబు ఏమై ఉంటుందనేది వేరే చెప్పాల్సిన అవసరం లేదు. డేటా సెంటర్ ఏర్పాటు చేస్తామంటే భూములు ఇచ్చేశారట!. ఇక్కడ మరో దారుణ విషయం ఏమిటంటే, ఈ కంపెనీకి ఇప్పటివరకు ఏ ప్రాజెక్టులు చేసిన చరిత్ర లేదు.

**నోరెందుకు మెదపడం లేదు?:**ఉర్సా కంపెనీ ప్రారంభించిన సతీష్ అబ్బూరి అనే వ్యక్తి ట్వంటీ ఫస్ట్ సెంచరీ అనే కంపెనీ పేరుతో చాలా మంది వద్ద రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు వసూలు చేసి మోసగించిన నేర చరిత్ర కలిగి ఉన్నాడు. ఉర్సా కంపెనీ పేరుతో కూటమి ప్రభుత్వం చేసిన అవినీతి గురించి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంటే దానిపై ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, హోం మంత్రి, మంత్రి లోకేష్ సహా ఏ ఒక్కరూ స్పందించడం లేదు. కంపెనీ ప్రతినిధులు మాత్రం 3.5 ఎకరాలు కోటి రూపాయలకు, 56.5 ఎకరాలు రూ.50 లక్షలకు కొనుగోలు చేశామని చెబుతున్నారు. అయితే ఆ వివరాలు కూడా తమ సొంత సోషల్ మీడియా అకౌంట్ ద్వారా ప్రకటించకుండా, టీడీపీ అధికారిక సోషల్ మీడియా అకౌంట్ల ద్వారా ప్రచారం చేయడం చూస్తుంటే భూ కుంభకోణంపై అనుమానాలు మరింత బలపడుతున్నాయి.

**విచారణ జరిపించాలి:**ఊరూ పేరూ లేని ఉర్సా కంపెనీకి వేల కోట్ల విలువైన భూమి కేటాయింపుపై సీబీఐ లేదా సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలి. ఉర్సా కంపెనీకి భూ కేటాయింపులకు సంబంధించి జరిగిన ఎస్ఐపీబీ, ఎస్ఐపీసీ మీటింగ్ మినిట్స్‌ను పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలి. కూటమి ప్రభుత్వంలో ప్రతిదీ

**ప్రైవేటు వశమే:** వైయస్సార్‌సీపీ హయాంలో మెడికల్ కాలేజీలు, పోర్టుల నిర్మాణం చేపట్టి వేగవంతంగా పనులు జరిగేవి. కూటమి ప్రభుత్వం వచ్చాక వాటిని ప్రైవేటుకు కట్టబెడుతున్నారు. గత వైయస్సార్‌సీపీ హయాంలో ఏపీ ఫైబర్‌నెట్ ద్వారా నిరంతరాయంగా ఇంటర్నెట్, ఛానల్స్ ప్రసారం జరిగేది. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఏపీ ఫైబర్‌నెట్ వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించారు. దాన్ని ప్రైవేటుపరం చేయడానికి కనెక్షన్లు తగ్గించుకుంటూ వస్తున్నారు.

ఏపీఎండీసీకి భవిష్యత్తులో రాబోయే ఆదాయాన్ని చూపించి రాజ్యాంగ విరుద్ధంగా రూ.9,500 కోట్ల రుణాన్ని తీసుకుని ఆర్థిక అరాచకాలకు పాల్పడుతున్నారు. రోడ్లను కూడా ప్రైవేటుపరం చేసి టోల్ వసూలు చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉందని సీఎం చంద్రబాబే చెప్పారు. ఈ 10 నెలల కాలంలో దాదాపు రూ.1.51 లక్షల కోట్లు అప్పులు చేసి కూడా ఒక్కటంటే ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేసిన పాపాన పోలేదు. కానీ, సీఎం చంద్రబాబు మాత్రం రాజధాని ప్రాంతంలో 5 ఎకరాల్లో బ్రహ్మాండమైన ప్యాలెస్‌ను నిర్మించుకుంటున్నారని పుత్తా శివశంకర్‌రెడ్డి గుర్తు చేశారు.

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ పై చేసిన వ్యాఖ్యలను ఖండించాలి స్పీకర్ రఘురాం రాజు పైన కేసులు నమోదు చేయాలి

ప్రజాభూమి, జీలుగుమిల్లి



సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రావు పైన చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ జీలుగుమిల్లి మండలంలో ఆ పార్టీ నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు పైన కేసు నమోదు చేయాలని వారి డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటీ సమావేశం స్థానిక ప్రజా సంఘాలు ఆఫీసులో చిట్టి బొమ్మ కొండలరావు అధ్యక్షతన జరిగింది. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు సీతారామయ్య మాట్లాడుతూ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పై డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజు అసభ్యకరంగా బెదిరిస్తూ దూషిస్తూ మాట్లాడటం, రాష్ట్ర కార్యదర్శిని విమర్శించే నైతిక హక్కు మీకు ఉందా, ఊసరవెల్లిలా రంగులు మార్చే మీకు పదవులు లేకపోతే బ్రతకలేని బతకలేరని ఆయన దుయ్య పెట్టారు. మా పార్టీ త్యాగాలు చేస్తూ అనునిత్యం ప్రజలతో ప్రజల కోసం వారి క్షేమం కోసం పోరాటం చేస్తున్న నాయకులు పై అనుచిత అవాకులో చవాకులు పేలితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. పార్టీలకతీతంగా అన్ని పార్టీల నాయకులు లౌకికవాదులు మేధావులు ప్రజాస్వామ్యవాదులు ఈ వ్యాఖ్యలను ఖండించాలన్నారు. మీ పద్ధతి మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో తగు గుణపాఠం తప్పదు అన్నారు. ప్రజలు తప్పక గుణపాఠం చెప్తారు అన్నారు. జగదాంబ ఆలయం వద్ద పార్టీ ఆధ్వర్యంలో నిరసన రాస్తారోకో నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కారం దుర్గ, రైతు సంఘం నాయకులు తుంకపల్లి శేషగిరిరావు, జక్కుల వెంకటేశ్వరరావు, దాసరి రామారావు,బి రమణ తదితరులు పాల్గొన్నారు.

## పశుసంపద పెరిగితే పాల ఉత్పత్తి పెరుగుతుంది :డాక్టర్ సాయి బుచ్చారు

ప్రజా భూమి, జీలుగుమిల్లి




పశుసంపద పెరిగితే పాల ఉత్పత్తి గండింగ పెరుగుతుందని పశుసంవర్ధక శాఖ జెడి సాయి బుచ్చ రావు అన్నారు.ప్రాంతీయ పశు వైద్య శాల, జీలుగుమి ల్లి లో ప్రపంచ పశు వైద్య దినోత్సవం ఘనం గా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డా.సాయి బుచ్చా రావు మాట్లాడుతూ పశు వైద్యుని యొక్క పాత్ర వన్ హెల్త్ లో కీలకమైన ది అని ఆహారం గా ఉపయోగ పడే పశువులకు వైద్యం చెయ్యడం కత్తి మీద సాము లాంటింది. మందులు యొక్క అవశేషములు పాల లో గాని, గుడ్ల లో కానీ మాంసం లో కాని ఉండ కూడదు పశు వైద్యుడు పశు ఆరోగ్య సంరక్షణ కాకుండా ప్రత్యక్షం గా కానీ, పరోక్షం గా కానీ ప్రజారోగ్యం, పర్యావరణ పరి రక్షణ లోనూ కీలక పాత్ర వహిస్తున్నాడు . ఈ సంవత్సరం ప్రపంచ పశు వైద్యుల నినాదం పశు ఆరోగ్యం కోసం అందరి తో టీమ్ గా పని చెయ్యాలి. ప్రాంతీయ పశు వైద్య శాల పరిధి లోని బాగా పని చేసిన సిబ్బంది కి ప్రశంస జ్ఞాపికలు అందజేశారు. ఇండియన్ ఇమ్యూనోలాజికల్స్ హైదరాబాద్ వాళ్ళు సిబ్బంది కి యాంటీ రాబీస్ టీకాలు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సహాయం తో చేశారు. ప్రసాద్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు జ్ఞాపికలు అందజేశారు.డా.విద్యారాణి, వి ఎస్ ఏ , ఏవివి సత్యనారాయణ వాలో , అమ్ములు జవో , అత్చుతారావు ల్ ఎల్ ఎస్ ఏ , ఎన్. రాజు ఎల్ ఎస్ ఏ , భవాని ఎల్ ఏ ఎస్ ఏ , ఏ హెచ్ ఏ లు హాజరైనారు.

## కూనవరం, విఆర్ పురం, చింతూరు మండలాల్లో జరిగిన ఆర్ అండ్ ఆర్ గ్రామసభలు.





ప్రజాభూమి, వి.ఆర్.పురం.

పోలవరం ముంపుకు గురి అవుతున్న కూనవరం, విఆర్ పురం, చింతూరు మండలాలోని కూనవరం, వడ్డిగూడెం, చొప్పలి మరియు మల్లెతోట గ్రామాలలో శనివారం ఆర్ అండ్ ఆర్ గ్రామ సభలను అధికారులు నిర్వహించారు. ఈ గ్రామ సభలలో అర్హుల మరియు అనర్హుల జాబితాను ప్రజా ప్రతినిధులు, అధికారుల మరియు నిర్వాసితుల సమక్షంలో చదివి వినిపించారు. జరిగిన గ్రామ సభలకు చింతూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భారత్ హాజరయ్యారు. ఇదే గ్రామసభలలో అనర్హులు మరియు రెండు జాబితాలో పేరు లేని వారు ఈ గ్రామసభలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వారికి దరఖాస్తులు అందించవచ్చునని ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ చింతూరు పేర్కొన్నారు. ఈ గ్రామ సభ జరిగిన నాటి నుండి 15 రోజుల వరకు నిర్వాసితులు నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ సందర్భం గా ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ చింతూరు వారు మాట్లాడుతూ ప్రతి ఒక నిర్వాతుడికి న్యాయం చేయడానికి కృషి చేస్తామని ఈ గ్రామసభ ను ఉద్దేశించి తెలిపారు. అదే విధముగా డ్రాఫ్ట్ అర్ %డ% అర్ ప్యాకేజీ ప్రతిపాదనలు పంపడానికి నిర్వాసితుల నుండి ఫిజికల్ డాక్యుమెంట్స్ అవసరం అవుతాయి అని కాబట్టి అందరూ ఫిజికల్ డాక్యుమెంట్స్ పంచాయతీ వారికి సమర్పించ వలసిందిగా కోరారు. ఈ నాలుగు గ్రామాలలో మొత్తం 2841 మంది పిడిఎఫ్ లు ఉన్నారు అని వారిలో 2521 మంది అర్హులు మరియు 320 మందిని అనర్హులగా గుర్తించడం జరిగినది. అనర్హుల నుంచి తీసుకున్న దరఖాస్తు పరిశీలించి వారిని కూడా రెండవ గ్రామ సభ నాటికి అర్హులుగా గుర్తించి వారికి కూడా న్యాయం చేయటం జరుగుతుంది అని తెలిపారు. నిర్వాసితులు ఎవరు కూడా మధ్యవర్తుల మాటలు నమ్మి మోసోవద్దని ఈ సందర్భం గా సూచించారు. ఇప్పటి వరకు వరకు 28 గ్రామసభలు నిర్వహించడం జరిగినది మరియు మిగిలిన 4 గ్రామాల గ్రామసభలుకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ గ్రామసభల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, తహశీల్దార్లు, ఎంపీడీవో లు, రెవెన్యూ మరియు పంచాయతీ రాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేఖపల్లి వద్ద వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

మండల పరిధి రేఖపల్లి గ్రామం వద్ద స్థానిక ఎస్ఐ సంతోష్ కుమార్, ఆధ్వర్యంలో శనివారం వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లోని యువత, ప్రజలు గంజాయి జోలికి వెళ్లి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, గంజాయి సమూలంగా నిర్మూలనకు ప్రత్యేక నిఘా పెట్టామనీ, అందుకే వాహనాల తనిఖీలు చేపడుతున్నామని అన్నారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, అన్ని వాహన ధ్రువ పత్రాలు కలిగి ఉండాలని, చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని తెలిపారు. అలాగే ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని, ఎవరు అటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడవద్దని ఆయన కోరారు





## పేరవరం భద్రవరం గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం పై కే ఏ పి ల అవగాహన సదస్సు.

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలంలోని పేరవరం, బద్రవరం గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ కే ఏ పి ద్వారా అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి మాట్లాడుతూ రైతులందరూ ప్రకృతి వ్యవసాయ సాగు విధానాల ద్వారా, భూమి సారవంతం చేసుకొని ఆరోగ్యకరమైన పంటలు పండించడం ద్వారా మెరుగైన ఫలితాలు ప్రకృతి వ్యవసాయంలో సాధించవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో కేఏపీ ల ద్వారా



రైతులతో కలిసి గ్రామాల్లో ర్యాలీలను శనివారం నిర్వహించారు. అదే విధంగా పేరవరం బద్రవరం రైతులుకు కర్రి వీరా స్వామి , దనేకుల భద్రం , గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) దేగల రాంబాబు నిమ్మగడ్డ సత్యనారాయణ చీమల రాంబాబు లను సన్మానం చేశారు. ఈ .కార్యక్రమంలో ఏలేశ్వరం



మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి ( బుజ్జి ) గ్రామ సర్పంచ్ లు బేరి వరలక్ష్మి కునపరెడ్డి సుబ్బారావు ఎంపీటీసీ కొప్పుల బాబ్జి , జిగటపూ సూరిబాబు సెక్రటరీ విజయ రైతులు గ్రామ పెద్దలు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేసేవరకు ఉద్యమమే..వైసిపి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో రైతులు పండించిన వరి పంటకు గిట్టుబాటు ధర ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, గిట్టుబాటు ధరకి ధాన్యం కొనకపోతే నష్టపోతున్న రైతుకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడి పోరాటం చేస్తుందని మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బొండాల రకం ధాన్యం కొనక రైస్ మిల్లర్స్ వల్ల రైతులు నష్టపోతున్నారు. రైతు ధాన్యం పట్టుకెళ్తుంటే టార్గెట్ అయి పోయిందని వెనక్కి తిప్పి పంపిస్తున్నారని వేణు ఆరోపించారు. ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధర ప్రకారం రైతులు పండిరచిన చివరి గింజ ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాల్సిందేనని ఆయన డిమాండ్ చేసారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో రైతులు సంతోషంగా ఉంటే ఇప్పుడు భయపడుతున్నారని, జిల్లా అధికార యంత్రాంగం, ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. వైసిపి ఏర్పాటు చేసిన ఆర్‌బికెలు, ఈ క్రాప్ బుకింగ్‌లు తీసేసారని ఎద్దేవా చేసారు. చంద్ర బాబుతో పాటు కూటమి నాయకులు, పవన్ కళ్యాణ్ కూడా బీసీలకు అనేక హామీలు ఇచ్చారు. మేనిఫెస్టో పవన్ కళ్యాణ్ కూడా సంతకం చేశారని తెలిపారు. 50 ఏళ్లు పైబడిన బీసీ కుటుంబాల్లో ఉన్న వ్యక్తులకు పెన్షన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని, అప్పుడే ఏడాది కావస్తోందని, అది అమలు చేయాలని వైఎస్ఆర్సిపి గుర్తు చేస్తుందన్నారు. గత ప్రభుత్వం అప్పులు ఎక్కువ చేసింది అని తప్పుడు లెక్కలు చూపించి దుష్ప్రచారం చేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ కాలంలో లక్ష 47వేల కోట్లు అప్పులు చేసిందన్నారు. ఇప్పుడు మత్స్యకార భరోసా 258 కోట్లు ఒక్కొక్కరికి 20 వేల చొప్పున ఇస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించడం సంతోషమేనని, అయితే పెన్షన్లను ఎలాగైతే పెంచి ఇచ్చారో అలాగే మత్స్యకారులకు కూడా మరొక 20 వేల చొప్పున పెంచి ఇవ్వాలని డిమాండ్ చేసారు. రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు వదిలేసి రాజధాని రాజధాని అంటున్నారు. అప్పులు చేసిన కట్టాలని మంత్రి నారాయణ ఆశ. అందులో వచ్చే కమిషన్ కోసం ఆరాట పడుతున్నారని ఆరోపించారు. పోలవరం 2027 కి పూర్తయితే చాలా సంతోషం. గతంలో కూడా నిర్మాణంలో ప్రోటోకాల్ పాటించలేదన్నారు. పోలవరాన్ని విభజన హామీల్లో జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది. కానీ సంపద సృష్టి కోసం పోలవరం తీసుకుంది చంద్రబాబేనని వ్యాఖ్యానించారు.

## ప్రవీణ్ కేసును సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి... లీ పోస్టు మార్టం కొరకు కోర్టును ఆశ్రయించా....

**మే 24 న ప్రవీణ్ మృతదేహం దొరికన చోట భారీ సభ.....**

**ప్రవీణ్ పగడాల ది హత్యని నమ్మేవారంతా స్వచ్ఛందంగా తరలిరావాలి ....**

**మాజీ ఎంపి జివి హర్షకుమార్**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ప్రవీణ్ పగడాల కేసును సిట్టింగ్ జడ్జికి అప్పగించి విచారణ జరిపించాలని అమలాపురం పార్లమెంట్ మాజీ సభ్యులు జివి హర్షకుమార్ కోరారు. ఈ మేరకు కోర్టులో పిల్ వేసినట్లు తెలిపారు. స్థానిక రాజీవ్‌గాంధీ కళాశాలలోని సమావేశపు హాలులో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హర్షకుమార్ మాట్లాడుతూ ప్రవీణ్ పగడాలది హత్యేనని, ఈ కేసు విచారణలో రాష్ట్ర పోలీసులు పట్ల తనకు నమ్మకం లేదన్నారు. అలాగే సిబిఐ విచారణను కూడా తాను విశ్వసించనన్నారు. ప్రవీణ్ పగడాల మృతదేహాన్ని వెనుక భాగం నుండి తీసుకు వెళ్ళేందుకు అవకాశం ఉందని, తాను అక్కడికి వెళ్ళి అంతా పరిశీలించడం జరిగిందన్నారు. ఆ ప్రాంతంలో ఒక గోనె సంచి, బీరు బాటిల్‌ను కూడా గుర్తించడం జరిగిందన్నారు. ప్రవీణ్ పగడాల పోస్టు మార్టం రిపోర్టును సైతం పోలీసులు ఇంతవరకు బయటపెట్టలే దన్నారు. తాను పోస్టు మార్టం రిపోర్టును పాత్రికేయులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కేసుకు సంబంధించి రీ పోస్టు మార్టం నిర్వహించాలని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరుతూ కోర్టులో పిల్ వేశామన్నారు. ప్రవీణ్ పగడాలది హత్యని నమ్మిన వారు ఆయన మృత దేహం దొరికిన చోటుకు వచ్చి కొవ్వుత్తులు వెలిగించి, నివాళులర్పించాలని తాను ఇచ్చిన పిలుపుకు మంచి స్పందన వచ్చిందన్నారు. పెద్దఎత్తున ప్రజలు ఇక్కడకు చేరుకుని నివాళులర్పించారని తెలిపారు. నిన్నటి వరకు కూడా ఎవరో ఒకరు కుటుంబాలతో వచ్చి నివాళులర్పించడం జరిగిందన్నారు. తాను అక్కడకు వెళితే ఒక కుటుంబం తనను పట్టుకుని ఏడ్చి జాగ్రత్తగా ఉండాలని సూచించారని వెల్లడిరచారు. ప్రవీణ్ పగడాల కేసు విషయంలో తాను చేస్తున్న న్యాయ పోరాటానికి ప్రభుత్వం కూడా సహకరించాలన్నారు. వచ్చే నెల 24న ప్రవీణ్ పగడాల మృతదేహం లభించిన ప్రాంతంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ప్రవీణ్‌ది హత్యే అని నమ్మే వారు స్వచ్ఛందంగా అక్కడికి చేరుకోవాలని మాజీ ఎంపీ హర్ష కుమార్ పిలుపు నిచ్చారు. మే 24 సాయంత్రం 6 గంటలకు సభ జరుగుతుందని, ఈ సభకు ప్రభుత్వం ఎటువంటి ఆటంకాలు సృష్టించకుండా అనుమతులు ఇచ్చి సహకరించాలని కోరారు. చర్చి పాస్టర్‌లు సహకరించి సభకు రావడానికి బస్సులతో పాటు సభకు వచ్చేవారికి భోజన సదుపాయాలు కల్పించాలని కోరారు. సభతో పాటు, తాను చేస్తున్న న్యాయపోరాటానికి సహకరించే వారి నుండి సహకారాన్ని స్వాగతిస్తానన్నారు. 24న నిర్వహించే బహిరంగ సభకు కెఎ పాల్,ఐ ఏ ఎస్ అధికారి విజయ్‌కుమార్ తదితరులను ఆహ్వానిస్తానని తెలిపారు. ప్రవీణ్ పగడాల మృతిపై స్పందించి, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన అజయ్‌బాబును తెలంగాణా ప్రభుత్వం అరెస్టు చేసి ఇబ్బందులు పెట్టిన విషయాన్ని కాంగ్రెస్ అధిష్టానం దృష్టికి తీసుకువెళతామని చెప్పారు. ప్రవీణ్ పగడాల మృతిపై స్పందించి హాస్పటల్ వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరికి కూడా పోలీసుల నుండి బెదిరింపు ఫోన్‌లు వచ్చాయన్నారు. ప్రవీణ్ పగడాల మృతితో ప్రభుత్వాలకు ఎటువంటి సంబంధం లేకపోతే తమ బహిరంగ సభకు సహకరించి, అనుమతులు ఇవ్వాలని కోరారు. ప్రవీణ్ పగడాల మరణించిన సమయంలో పెద్దఎత్తున క్రైస్తవులు ఆసుపత్రి వద్దకు విచ్చేసినా ఎటువంటి లా అండ్ ఆర్డర్ సమస్య రాలేదని గుర్తు చేశారు. అలాగే కొవ్వుత్తుల ప్రదర్శన సమయంలోను ఎటువంటి ఇబ్బందులు ఎదురు కాలేదని, కావునా 24న నిర్వహించే బహిరంగ సభకు అనుమతి ఇవ్వాలని ఆయన కోరారు.

## సీబీఐ పేరుతో బెదిరింపులు

### డబ్బు ఇవ్వకుంటే కుమారులను చంపేస్తామని వీడియోకాల్

### భయపడి ఆన్‌లైన్ ద్వారా నగదును బదిలీ చేసిన బాధితురాలు

ప్రజా భూమి కొత్తపేట

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సైబర్ నేరగాళ్లు ఘరానా మోసానికి పాల్పడ్డారు. కొత్తపేటలో ఓ విశ్రాంత ఉద్యోగినిని బెదిరించి ఆమె నుంచి భారీ మొత్తంలో డబ్బు కాజేశారు. బాధితురాలు రూ.30 లక్షల నగదును బ్యాంకులో జమ చేయడాన్ని కేటుగాళ్లు గమనించారు. ఆ తర్వాత ఆమె వివరాలు తీసుకొని సీబీఐ అధికారుల మంటూ ఫోన్ చేశారు. డబ్బు ఇవ్వకుంటే కుమారులను చంపేస్తామని వీడియోకాల్ చేసి బెదిరించారు. దీంతో భయపడిన ఆమె ఆన్‌లైన్ ద్వారా నగదును బదిలీ చేశారు. ఆ తర్వాత అది మోసమని గ్రహించిన బాధితురాలు కొత్తపేట పోలీసులను ఆశ్రయించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## ఉగ్ర దాడికి నిరసనగా కూటమినేతల కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ

ప్రజాభూమి,బుట్టాయగూడెం.

పహల్గాం ఉగ్ర దాడికి నిరసనగా కూటమినేతల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. మండలంలోని బుట్టాయిగూడెం లో శనివారం సాయంత్రం భారతీయ జనతా పార్టీ,,తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ,,కూటమినేతల ఆధ్వర్యంలో కొవ్వొత్తులను వెలిగించి శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి కూటమినేతలు మాట్లాడుతూ మతోన్మాదంతో ముష్కరులు చేసిన ఉగ్రదాడి నీతి బాహ్యమైన చర్య అని అన్నారు. మతసామరస్యాన్ని , శాంతి భద్రతలను, దేశ సౌభాగ్యాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఇటువంటి ఉగ్ర దాడి చర్యలను ఖండించాలని అన్నారు. ప్రపంచ శాంతి గేయంగా ప్రతి ఒక్కరూ మతసామరస్యంతో మెలగాలని అన్నారు. స్థానిక నెహ్రూ బొమ్మ సెంటర్ నుండి గ్రామ వీధులలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు కరాటం ఉమామహేశ్వరరావు, కొండేపాటి రామకృష్ణ, పాదం నాగకృష్ణ,మెట్ల బుచ్చిరాజు,మనెల్లి బాలు, నడింపల్లి



గంగాభవాని,, మాటూరి మునలయ్య, తీగల గోపాలకృష్ణ, చిలకమూడి సుధాకర్, పైడా వసంతరావు, కైకాల సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# తొలి తిరుపతికి పోటెత్తిన భక్తులు.. భారీ ఆదాయం

ప్రజా భూమి ప్రతినిధి, పెద్దాపురం



స్వయంభూ క్షేత్రం గా ప్రసిద్ధి చెందిన పెద్దాపురం మండలంలోని తొలి తిరుపతి క్షేత్రానికి శనివారం భక్తులు భారీగా తరలివచ్చారు. శృంగారం వల్లభ స్వామి దర్శనాలకు వచ్చిన భక్తులతో స్వామికి 3,23,118 రూపాయలు కానుక గా వేసిన సందర్భంగా స్వామి వారికి ఆదాయం లభించినట్లు ఈవో వడ్డె శ్రీనివాసరావు శనివారం తెలిపారు. అర్చకులు పెద్దింతి పురుషోత్తమాచార్యులు పెద్దింతి నారాయణ ఆచార్యులు శృంగారం వల్లభ స్వామికి విశేష పూజలు చేశారు. సర్పంచ్ కృష్ణమూర్తి, గ్రామస్తులు స్వామి సేవలో పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన గవర్నమెంట్ హై స్కూల్ జగ్గంపేట విద్యార్థి అన్నం దేవుల శామ్యూల్ రాజుకి 600కు 579 మార్కులు, జిల్లా పరిషత్ హై స్కూల్ రాజపూడి విద్యార్థిని దేగల సుబ్బలక్ష్మికి 600కు 570 మార్కులు, రాజపూడి హై స్కూల్ విద్యార్థిని పైలా కావ్య శ్రీ కి 600కు 568 మార్కులు, జిల్లా పరిషత్ హై స్కూల్ మావిడాడ విద్యార్థిని గౌతమి జోష్నాకు566 మార్కులు సాధించారు. వీరందరినీ జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు జ్యోతుల నెహ్రూ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మీరంతా మరెన్నో ఉన్నత చదువులు చదువుకుని మంచి ఉద్యోగాలు సాధించి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, గండేపల్లి జడ్పిటిసి పరిమి మంగతాయారు బాబు, ఎంఈఓ స్వామి, జిల్లా యుటిఎఫ్ నాయకులు పడాల వీర వెంకట సత్యనారాయణ (పి వీ )జగ్గంపేట మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షల్లో మూర్తి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రభంజనం.

ప్రజాభూమి గండేపల్లి.



గై గల పాడు గ్రామపంచాయతీ పరిధిలో గల మూర్తి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రభంజనం సృష్టించింది. 500 కంటే ఎక్కువ మార్కులు సాధించిన కే ఉదయ్ కిరణ్ (576) జి హేమ సంతోష్ (559) జి, జయ మహా సింధు (552). పి చరణ్ ( 551) ఎం పావని ( 550) సిహెచ్ సూర్యప్రభాస్ ( 527) వి ఎన్ వికాస్ (513) మరియు 400 కంటే పైగా ( 495),( 482) ,(458) , (443) , (412), తో ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ గౌరవ మెమెంటోలు తో సత్కరించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సమిష్టి కృషితో ఈ విజయం సాధించారని తెలిపారు. కరస్పాండెంట్ బాలిక నరసింహమూర్తి గారి క్రమశిక్షణ నిరంతర కృషి ఈ విజయానికి నిదర్శనంగా పలువురు ప్రముఖులు అభినందించారు. మూర్తి గారి విద్యా కృషిని, సామాజిక సేవలను కొనియాడారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ నరసింహ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులంతా చదువులో రాణించి ఉన్నత స్థాయిని అధిరోహించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని అన్నారు. అనంతరం మూర్తి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థుల కొంతమంది తల్లిదండ్రులు అనారోగ్యంతో బాధపడుతున్నారు అన్న విషయం తెలుసుకుని కరస్పాండెంట్ మూర్తి మరియు ఉపాధ్యాయులు కలిసి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం య అందించారు.



# సింగరమ్మ చింత అమ్మవారి ఆలయ అర్చకురాలికి న్యాయం జరగాలి..

## ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సిపి ఎం ఎల్. లైబ్రేషన్ జిల్లా కార్యదర్శి ఎగుపాటి అర్జున్.

ప్రజా భూమి గోకవరం:



గోకవరం మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న ప్రసిద్ధి సింగరమ్మ చింత అమ్మవారి ఆలయంలో అర్చకురాలిగా పనిచేస్తూ ఎన్నో దశాబ్దాలు నుండి అక్కడ ఆలయ అభివృద్ధి పనులను వట్టికూటి సీతామాలక్ష్మి కుటుంబ సభ్యులు పర్యవేక్షిస్తూ వస్తున్నారు. ఈ నేపధ్యంలో బుధవారం కొంతమంది పెత్తందారులు ఆమె నివాసం ఉంటూ జీవనాధారం పొందుతున్న కిరణా షాపును రాత్రికి రాత్రి ధ్వంసం చేశారు ప్రశ్నిస్తే ప్రాణాలు తీస్తామని బెదిరించారని ఈ ఘటనపై గోకవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఇప్పటికీ మూడు రోజులు గడుస్తున్న అధికారుల నుండి ఎటువంటి స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బాధితురాలికి సిపిఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జున్ అండగా నిలిచారు ఆమెకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తారని హెచ్చరించారు దశాబ్దాలు తరబడి ఆలయ అభివృద్ధి పనులను చూసుకుంటూ అక్కడే షాపు పెట్టుకుంటే ఆ షాపును ధ్వంసం చేసి ఇతర విలువైన వస్తువులను అపహరించిపోయారని చెప్పారు మహిళ అని చూడకుండా ఆమెను దూషించి దాడి చేయడం దారుణమని తెలిపారు వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ దృష్టి సారించి అర్చకురాలకు తగు న్యాయం చేయాలని కోరారు. న్యాయం జరగని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనను ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగులపల్లి అచ్చారావు దిమ్మిడి అప్పారావు సిద్ధా బత్తుల అప్పారావు ఆలయ అర్చకురాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

# జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య

ప్రజాభూమి గోకవరం:



జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం హేయమైన చర్యని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. వైఎస్సార్ సీపీ జగ్గంపేట ఇన్‌ఛార్జి తోట నరసింహం ఆదేశాల మేరకు గోకవరంలో స్థానిక పాతబస్టాండ్ సమీపంలో వైఎస్సార్ విగ్రహం వద్ద ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారి ఆత్మశాంతి కోసం శనివారం సాయంత్రం కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. మృతుల ఆత్మశాంతికి మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ఉగ్రవాదులు అమాయకులను పొట్టన పెట్టుకుంటున్నారన్నారు. తోటి భారతీయులపై ఇటువంటి దాడి జరగడం బాధాకరమన్నారు. భారతీయులంతా కులమతాలకు అతీతంగా ఐకమత్యంగా ఉండాలన్నారు. పహల్గాంలో ఉగ్రవాదుల దాడికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాకినాడ గేట్వే పోర్టు లిమిటెడ్ పనులను పరిశీలించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

## కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమడి కొండ బాబు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




కాకినాడ జిల్లాలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, ఆర్ అండ్ బి రోడ్ల పురోగతిపై రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, శనివారం జిల్లా అధికారులతో పోర్టును సందర్శించి సమీక్ష నిర్వహించారు. పోర్టుల సందర్శన నేపథ్యంలో జిల్లాకు విచ్చేసిన మంత్రిని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ రాహుల్ మీనా మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పోర్టులు భూసేకరణ, నిర్మాణంలో తలెత్తుతున్న సమస్యలపై ఆ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి చర్చించారు. జిల్లాలో ఆర్ అండ్ బి రోడ్ల పురోగతి, వాటి స్థితిగతులు, భూసేకరణ వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, ఆర్ అండ్ బి శాఖ, పోర్టుల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం తొండంగి మండలం పెరుమల్లాపురం కాకినాడ గేట్వే పోర్టు లిమిటెడ్ పనులను మరిటైన్ బోర్డు సీఈఓ ప్రవీణ్ ఆదిత్య, పోర్ట్ అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి పర్యటించారు.

# భవన నిర్మాణానికి స్వయ ధ్రువీకరణ పత్రాన్ని లైసెన్స్ పొందిన టెక్నికల్ సర్వేర్ ద్వారా అనుమతులను సులభతరం చేసిన ప్రభుత్వం...

## ఏలేశ్వరం నగర్ పంచాయతీ కమిషనర్ ఎం సత్యనారాయణ.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం నగర్ పంచాయతీలో ఎవరైనా భవన నిర్మాణానికి అనుమతులు కోరిన యెడల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 20 ప్రకారం వెసులుబాటును కల్పించినట్లు ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ ఎం సత్యనారాయణ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ప్రభుత్వ లైసెన్స్ పొందిన టెక్నికల్ సర్వేయర్ ఇచ్చిన లేక ఇంజనీరింగ్ అధికారి ఇచ్చిన గ్రామకంఠం అధికారిక లేఔట్లలో భవన నిర్మాణం చేసుకోవచ్చని ఈ మేరకు ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 20 ని గత నెల నాలుగో తేదీ 2025న ఈ జీవోను విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే ఈ నగర పంచాయతీ పరిధిలో అనుమతి పొందిన లేఔట్లలోనూ గ్రామకంఠలలోను భవన నిర్మాణాలు చేసుకునేందుకు ఎవరైనా అభ్యర్థులు అభ్యర్థిస్తే వారికి నగర పంచాయతీకి నేరుగా గాని లేదా సివిల్ డిప్లమా లేక సివిల్ ఇంజనీరింగ్ చేసిన వారు లైసెన్సుల కొరకు గ్రామపంచాయతీకి గాని లేదు నేరుగా ఆన్లైన్లో లైసెన్సులు పొందుకున్నందుకు వీలు కల్పిస్తూ దరఖాస్తులను కూడా ఆహ్వానిస్తున్నట్లు కమిషనర్ ఆ ప్రకటనలో సత్యనారాయణ తెలిపారు. అలాగే ఈనెల 28వ తేదీన నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశాన్ని ఉదయం 10 గంటల 30 నిమిషాలకు నగర పంచాయతీ కార్యాలయం నందు (సాధారణ కౌన్సిల్) సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటనలో వివరించారు.

# జగ్గంపేట మండల ప్రభుత్వ ఉద్యోగుల రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద జగ్గంపేట మార్కెట్ కమిటీ భవనం లో జగ్గంపేట మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ వారు ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఉద్యోగుల రక్తదాన శిబిరాన్ని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతులు మీదుగా ప్రారంభించారు. రెడ్ క్రాస్ డాక్టర్ పరాసార ఆధ్వర్యంలో రక్తాన్ని సేకరించారు. అనంతరం రక్తదానం చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను పేరుపేరునా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూనే స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో భాగంగా ఈరోజు రక్తదానం చేయడం చాలా అభినందనీయమని అన్నదానం చేస్తే ఆరోజు ఆకలి తీరుతుందని, విద్యాదానం చేస్తే మంచి ప్రయోజకులు అవుతారని, కానీ ప్రమాదంలో గాయపడి రక్తం కోసం ఎదురుచూస్తున్న వారికి రక్త దానం చేసి మీరందరూ ప్రాణదాత అవుతున్నారని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి రక్తం దానం ఇవ్వడం ద్వారా దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు రాకుండా మంచి ఆరోగ్యంతో జీవనం సాగించవచ్చని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎంపీపీ అత్తులూ నాగబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, ఎమ్మార్వో శ్రీరామ్, సిడిపిఓ పూర్ణిమ, ఎంఈఓ స్వామి, జిల్లా యుటిఎఫ్ నాయకులు పడాల వీర వెంకట సత్యనారాయణ (పి వీ) పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు, వీఆర్ఏలు, యుటిఎఫ్ నాయకులు సచివాలయ సిబ్బంది, ఎన్ఆర్జిఎస్ సిబ్బంది పాల్గొని రక్తదానం చేశారు.

# సమ్మర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట పట్టణంల గుర్రప్పాలెం రోడ్డు లో శ్రీ బాలాజీ రైస్ మిల్ ఎదుట ఉన్న గ్రౌండ్లో జగ్గంపేట యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ పోటీలు ప్రారంభోత్సవంలో పాల్గొన్న జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్. జగంపేట యూత్ సమ్మర్ ప్రీమియర్ లీగ్ పేరిట క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యి క్రీడాకారులు అందరిని పలకరించి ఆల్ ది బెస్ట్ తెలియజేశారు.టోర్నీలో మొదటి మ్యాచ్ లెజెండ్స్ %జ% రైజింగ్ స్టార్స్ కి టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించారు. మ్యాచ్ కి ముందు పహల్గాం ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన మృతులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రాజనాల శ్రీను, కురుమల్ల నాగేశ్వరరావు, మాదారపు వీరబాబు, మొగిలి గంగాధర్,పులిసి ఐ రాజు, సూరపు రెడ్డి నరేష్, కాయల మణికంఠ, సత్యం శెట్టి గణేష్, గోకేడ ప్రసాద్, గంధం శ్రీనివాస్, గుంట ముక్కల చిన్న,గోన శివ, పొన్నగంటి వీరబాబు ఇతరులు పాల్గొన్నారు

# ఏడిబి రోడ్డు పనులు పరిశీలించిన రోడ్లు భవనాలు శాఖామంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.

ప్రజా భూమి గండేపల్లి.





గండేపల్లి మండలం సూరంపాలెం శివారు రామేశ్వరం పేట గ్రామం వద్ద సామర్లకోట నుండి రాజానగరం వెళ్లే ఏ డి బి రోడ్డు పనులను పరిశీలించడానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి విచ్చేశారు. ముందుగా మంత్రి జనార్దన్ రెడ్డికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఆర్ అండ్ బి ఇంజనీర్లు, రోడ్ కాంట్రాక్టర్ బి ఎస్ ఆర్ ఇన్ఫ్రా టెక్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, నిమ్మకాయల చినరాజప్ప, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ తో కలిసి రోడ్డు పనులు పరిశీలించారు.,ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మంత్రి తో మాట్లాడుతూ ఈ సర్కిల్ లో విద్యాసంస్థలు ఎక్కువగా ఉండటం తో హాస్టల్స్, స్టడీ సెంటర్ లు ఉన్నాయని వీటన్నిటికీ అనువుగా ఇక్కడ ఫ్లై ఓవర్ క్లోజ్ బ్రిడ్జి కాకుండా పిల్లర్స్ పై ఏర్పాటు చేయాలని మంత్రికి ఎమ్మెల్యే నెహ్రూ విన్నవించుకున్నారు. మంత్రి ఎమ్మెల్యే తో అన్ని రకాలుగా పరిశీలించి దానిపై తగు చర్యలు తీసుకుంటానని మంత్రి అన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో మిగిలి ఉన్న రోడ్ల గురించి మంత్రికి దృష్టికి తీసుకు వెళ్ళగా ఆయన సానుకూలంగా స్పందించి వాటి పరిష్కారానికి కూడా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు, ఎస్ వి ఎస్ అప్పలరాజు,పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం,ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, పాలచర్ల సత్యనారాయణ, ఆర్ అండ్ బి ఎస్ ఈ జి. కాంత్, ఏఈలు ఎస్ బి వై రెడ్డి, బి రాము, కే రవీంద్ర, జి శ్రీనివాస్, బి ప్రసాద్ బాబు, టిడిపి నాయకులు కుంచే రామకృష్ణ, పోసిన బాబురావు, గింజల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇలాంటి దాడులు పునరుద్ధం కాకుండా ప్రధాని కఠిన చర్యలు చేపట్టాలి..

## ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షుడు డాక్టర్ సకఖిరెడ్డి విజయబాబు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం.




ఉగ్రవాదుల దుష్ట చర్యల వలన మృతి చెందిన 28 మంది ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ ఏలేశ్వరం లోని బాలాజీ చౌక్ వద్ద ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ శాంతి నిర్వహించారు. ఈ ర్యాలీలో డొక్కా సీతమ్మ సేవా సమితి,వివేకానంద సేవా సమితి, ఎల్ఐసి ఏజెంట్లు అసోసియేషన్, ఆర్యవైశ్య ప్లాటినం కపుల్స్,పెన్షనర్స్ అసోసియేషన్,ముస్లిం సోదరులు, పట్టణ ప్రజలతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ చేసి,మానవహారం నిర్వహించారు.అనంతరం ఉగ్రవాదుల దుష్ట చర్యల వల్ల మరణించిన భారతీయులకు ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షులు ప్రముఖ వైద్యులు సకిరెడ్డి విజయబాబు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో పహాల్గామా ప్రాంతంలో పర్యాటకానికి వెళ్లిన భారతీయ పర్యాటకులను ఉగ్రవాదులు దుష్ట చర్యలకు పాల్పడి వారి ప్రాణాలు తీయడం చాలా బాధాకరమని, మన దేశం కోసం అందరూ కలిసి పయనించాలని ఒకే నినాదంతో దేశం తరఫున భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏ నిర్ణయం తీసుకున్న భారతీయు లందరూ కట్టుబడి ఉండాలని,ఇలాంటి దాడులు తిరిగి పునరావృతం కాకుండా భారత ప్రభుత్వం చూడాలని కోరారు. .ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బోడసకుర్రు గ్రామంలో మంచినీటి ట్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు

ప్రజాభూమి అమలాపురం



త్రాగు నీటి సమస్య తలెత్తకుండా అందరికి మంచినీటిని అందించాలనే తపనతో పనిచేస్తున్నట్టు అమలా పురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అల్లవరం మండలం బోడసకుర్రులో మంచినీటి టాంక్‌ను శనివారం ప్రారంభించారు. నియఅజకవర్గంలో అన్నిగ్రామాలలో మంచినీటి సమస్య లేకుండా పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెంతుకూరి సత్తిబాబు రాజు రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు శ్రీమతి రొక్కాల విజయలక్ష్మి, చింతా శ్రీను ముత్యాల బాబీ. పచ్చిమాల ఏడుకొండలు కైరాం రాము ఈతకోట నాగేశ్వరరావు కోపనాతి తాతాజీ కాకిలేటి సూరిబాబు మట్టపర్తి బాబాయిలు దొమ్మేటి రాజు దొమ్మేటి రాధాకృష్ణ.ఒల్లేటి పరమేష్ చింతా శ్రీను రోళ్ళ శ్రీను కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాపుసేన ఆధ్వర్యంలో పాత్రికేయునికి ప్రసంశలు

ప్రజాభూమి అమలాపురం



అంధ్రప్రదేశ్ రాష్ట్ర జై కాపు సేన ఆధ్వర్యంలో పాత్రికేయుడు సత్తి శ్రీరామ వరప్రసాద్ ను శనివారం కూన వరంలో ఘనంగా సత్కరించారు. రైతుల సమస్యల్ని పత్రిక ద్వారానే కాక సమస్యను అధికారుల వద్దకు నాయ కుల వద్ద కు తీసుకువచ్చి పరిష్కరించేందుకు కృషి చేస్తు శ్రమిస్తున్నాడని వారు ప్రసంశించారు. రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ బసవా చినబాబు అధ్యక్షతన జరిగిన ఈ కసర్యక్రమంలో రామ వర ప్రసాద్ కు శాలువ కప్పి జ్ఞాపికను అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆక్వాసేన వర్కింగ్ ప్రెసిడెంట్ మేడిద శంకరం అంబేద్కర్ కోనసీమ జిల్లా రైతు విభాగ అధ్యక్షులు తిక్క శేషుబాబు, జిల్లా ప్రెసిడెంట్ రంకిరెడ్డి సూర్యనారాయణ మూర్తి జిల్లా ప్రెసిడెంట్ పోలిశెట్టి బాబులు జై కాపు సేన రాష్ట్ర కార్యదర్శి గొల్లకోటి తాతాజీ జిల్లా ఉపాధ్యక్షులు నల్లారెడ్డి నాయుడు జిల్లా రైతు విభాగం కార్యదర్శి నిమ్మకాయల సత్యనారాయణ కాపు నాయకుడు సత్తి అయ్యప్ప పాల్గొన్నారు.

## వాహనాలు తనఖీ ఆపై కౌన్సిలింగ్.

ప్రజాభూమి ,కాజులూరు.



గొల్లపాలెం ,కరప పోలీస్ స్టేషన్ల ఎస్ఐలతో పాటు సిబ్బంది వాహనాలు తనిఖీ చేసి ఆపై వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ మేరకు శనివారంకాకినాడ జిల్లా ఎస్పి జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు రెండు గంటల పాటు పెనుగుదురు వంతెన వద్ద కరప ఎస్సై సునీత , గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ ఇరు స్టేషన్ ల సిబ్బంది తో కలిపి వాహన తనికీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వాహనదారులను ఆపి హెల్మెట్ లేని వాహనాలను, నెంబర్ ప్లేట్ సరిగ్గా లేని వాహనాలను ఆపి రికార్డులని తనికీ చేసారు . ఈసందర్భంగా వాహనాలను నడిపే వారికి హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని , అదేవిధంగా వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాలని జాగ్రత్తలు, నిబంధనలు పాటించడం వంటి పలు సూచనలుతో కౌన్సిలింగ్ ఇచ్చారు.

## గుబ్బాలమ్మ అమ్మవారి ఆలయానికి కంబాల లక్ష రూపాయలు విరాళం

ప్రజాభూమి గోకవరం:



గోకవరం గ్రామ దేవత మాతృశ్రీ గుబ్బాలమ్మ తల్లి అమ్మవారి ఆలయానికి రంగులు వేయించడానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళాన్ని శనివారం రాత్రి తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గుబ్బాలమ్మ అమ్మవారి ఆలయానికి రంగులు వేయించడానికి 4 లక్షల 50 వేలు రూపాయలు ఖర్చవుతుందన్నారు. ఆలయానికి రంగులకు అయ్యే ఖర్చు మొత్తం తానే ఇస్తానని గతంలో హామీ ఇచ్చినట్లు తెలిపారు. దీనిలో భాగంగా మొదటి విడతగా లక్ష రూపాయలను కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గోకవరం మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, గుబ్బాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ఆచంట రాజు, వైస్ చైర్మన్ సన్యాసిరావు, శివరామ్, మందపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు...

## 28 న మోడరన్లో మోడల్ పాలీసెట్-2025 పరీక్ష

ప్రజాభూమి, రామచంద్రపురం.



రామచంద్రపురం పట్టణంలో మోడరన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 28 న (సోమవారం)ఉదయం 9 గంటలకు మోడల్ పాలీసెట్–2025 నిర్వహిస్తున్నట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు తెలిపారు. మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, నగదు పురస్కారం అందజేయనున్నట్లు తెలిపారు. సోమవారం ఉదయం 8 గంటలకు మోడరన్ కాలేజీకి వచ్చి నేరుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని తెలిపారు. అలాగే ఏప్రిల్ 30న జరగబోయే ప్రభుత్వ పాలీసెట్ పరీక్షకు సన్నాహక పరీక్షగా మోడరన్ మోడల్ పాలీసెట్ ఉపయోగపడుతుందని రావు ఈసంధర్భంగా పేర్కొన్నారు.

## అమ్మ చల్లని చూపు ప్రజల అందరిపై ఉండాలి....
### జిల్లా టిడిపి అధ్యక్షురాలు అనంత కుమారి.

ప్రజా భూమి ఆలమూరు



శ్రీ నూకంబిక అమ్మవారి చల్లని చూపు ప్రజల అందరిపై ఉండాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి పేర్కొన్నారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఆరాధ్య దైవమైన ఆలమూరు మండలం చింతలూరు శ్రీ నూకంబిక అమ్మవారిని రెడ్డి అనంత కుమారి శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ముందుగా ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది పాడిపంటలతో అన్నదాతల ముఖంలో చిరునవ్వులు చిందించాలని, ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈమె వెంట రాష్ట్ర మహిళా నాయకురాలు దండంగి మమత, వైట్ల శేషుబాబు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల సంక్షేమంకు వారి అభివృద్ధికి తోడ్పడుతుంది
### కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం




కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల సంక్షేమం నకు వారి అభ్యున్నతికి ఇతోధికంగా తోడ్పడుతుం దని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్అన్నారు. శనివారంస్థానిక కలెక్టర్ కార్యాలయం నందు జిల్లాస్థాయిలో మ త్స్యకారుల సేవ పథకంలో భాగంగా గంగపుత్రులకు వేట నిషేధ కాల భృతికి సంబందించి ఆర్ధిక సహాయాన్ని పంపినీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపల వేట నిషేధ కాలం ఈనెల 15వ తేదీ నుండి జూన్ 14 వరకు ఉందని తద్వారా జీవ నాధారం కోల్పోతున్న జాలర్ల కుటుంబాలకు ప్రభుత్వం రూ. 20 వేల చొప్పున రెండు నెలలపాటు జీవనభృతిని అందించారన్నారు వేట నిషేధిత సమయంలో మత్యకార కుటుంబాలు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో ఒక్కొక్క కుటుం బానికి రూ. 20 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించందన్నారు. కాట్రేనికోన మండలం లో 5,583, మంది, మామిడి కుదురు లో 2,070 మంది, ఐ పోలవరంలో 1,393 మంది, సఖినేటి పల్లిలో 1,356 మంది, అల్లవరం లో 704 మంది ఉప్పలగుప్తం మండలంలో 17 మంది వెరసి 11,123 మంది మత్స్య కార లబ్ధిదా రులు జిల్లా వ్యాప్తంగా రూ. 22 కోట్ల 24 లక్షల 60 వేలు మేర లబ్ధిని పొందారన్నారు. మత్స్యకార ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలపై పరిష్కారానికి తగు చర్యలు చేపట్టి మత్స్య కారుల జీవనోపాదులు పెంపు దలకు కృషి చేస్తామన్నారు ముమ్మిడివరం శాసనసభ్యు లు ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ ఎన్నికల ముందే మత్స్యకార కుటుంబాలకు రూ. 10 వేల సాయాన్ని రూ. 20 వేలకు పెంచుతామని ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ప్రకటించి ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా నుండి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు 2014లో అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం మత్యకారులకు వేట నిషేద సమయంలో నగదు రూపంలో సాయం చేయడం ప్రారంభిం చింద న్నారు. ఒక్కొక్క మత్స్యకార కుటుంబానికి దశల వారీగా వేట నిషేధిత భృతి పెంచుతూ ఇచ్చేదని. దీంతో పాటు వల లు, పడవలు, ఐస్బాక్సులు రాయితీల ద్వారా అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆక్వా రంగానికి, మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు గతంలో రూ 10 వేలు ఉన్న నిషేధిత భృతిని రెట్టింపు చేసి అందించడం మంచి పరి ణామమన్నారు. అగ్నికుల క్షత్రియుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని అదేవిధంగా అమలాపురం ముమ్మిడివరం అసెంబ్లీ నియోజక వర్గాలలో పెర్రీ పాయింట్లు మత్స్యకార పథకాల ద్వారా అభివృద్ధి పరిచి మత్స్య సంపద ను పెంచుతూ మత్స్యకారుల జీవనోపాదులను మెరు గుపరచాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారులు ఎంపికలో ఎదురైన 300 యూనిట్లు కరెంటు వాడకం, ఫోర్ వీల్ వాహనం కలిగి ఉం డడం , ఇతర త్రా సమస్యల వల్ల జిల్లాలో 344 మంది అన ర్హులుగా గుర్తించారని, కేవలం డేటా ఎంట్రీ సాంకేతికారణాల తో అర్హత సాధించ లేని వారి ని మరలా అర్హులుగా గుర్తిస్తూ జాబితా ను పునరుద్ధరించా లని సూచించారు. రాష్ట్రం ఆర్థికపరమైన ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ గంగ పుత్రుల సంక్షేమాన్ని కాంక్షించి ఇబ్బంది అయినప్పటికీ జీవన భృతిని పెంచి ఇవ్వడంజరుగుతుందన్నారు. స్థానికశాసన సభ్యులు అయితా బత్తుల ఆనందరా వు మాట్లాడుతూ జిల్లాలో కనీసం రెండు హార్బర్ లను నిర్మించినట్లయితే మత్స్య కారులకు పరి పూర్ణమైన ఉపాధి లభిస్తుందని ఆ దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు. పెర్రీ పాయింట్ల లో మత్స్యకార రాయితీ పథకాలు అమలు చేస్తూ మత్స్య సంపదను పెంచుతూ అగ్నికుల క్షత్రియుల జీవి తాలలో వెలుగులు నింపాలని కోరారు. మత్స్యకారుల పట్ల నిబద్ధతతో రాష్ట్ర ముఖ్యమంత్రి పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా జాయిం ట్ కలెక్టర్ టి నిషాంతి, ఆర్డీవో కె మాధవి, మత్స్యశాఖ జేడీ పీవీ శ్రీనివాసరావు, మ త్స్య కార నాయకుడు నాగిడి నాగేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు వివేకానంద, ఎస్సీ కార్పొ రేషన్ డైరెక్టర్ అశోక్, ఎఫ్ డి ఓ గోపాలకృష్ణ మత్స్య కార ప్రతినిధులు పాల్గొ న్నారు.

## మహిళల స్వయం ఉపాధికి కూటమి ప్రభుత్వం కృషి
### ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభంలో మంత్రి సుభాష్ తండ్రి సత్యం.

ప్రజాభూమి,కాజులూరు .





రాష్ట్రంలో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక స్వావలంబన సాధించే లక్ష్యంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం తెలిపారు. శనివారం కాజులూరు మండలం గొల్లపాలెంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలను సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలను ప్రారంభించి మహిళలలో నైపుణ్యాభివృద్ధిని పెంచే దిశగా కృషి చేస్తుందన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో బీసీ కార్పొరేషన్ ఫైనాన్స్ వెల్ఫేర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగిందన్నారు. మహిళలకు 3 నెలలపాటు కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ తరగతులు బ్యాచుల వారీగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 వరకు, మళ్ళీ మధ్యాహ్నం 1 నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక శిక్షణ ఇచ్చే వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కుట్టు మిషన్ నేర్చుకునే మహిళలు ప్రతిరోజు తప్పకుండా హాజరైన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. శిక్షణ కేంద్రానికి హాజరయ్యే మహిళలకు ప్రతిరోజు బయోమెట్రిక్ హాజరు నమోదు చేయడం జరుగుతుందని, కనీసం 75 శాతం హాజరు కలిగిన మహిళలకు శిక్షణ చివరి రోజున కుట్టు మిషన్ ఉచితంగా ఇవ్వడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందన్నారు. అవసరమైతే జిల్లావ్యాప్తంగా ప్రత్యేకంగా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసి బట్టలు కుట్టడానికి ఆర్డర్లు శిక్షణ పొందిన మహిళలకు వచ్చేలా మంత్రి సుభాష్ చర్యలు తీసుకుంటారన్నారు. రానున్న రోజుల్లో బ్యూటీ పార్లర్, ఎంబ్రాయిడరీ కోర్సుల కూడా ఉచితంగా నేర్పిస్తామన్నారు. ప్రకృతి వ్యవసాయంలో కూడా మహిళలకు శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పించడానికి ప్రత్యేకంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఏడాదికి సుమారు 1,75,000 మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా మహిళలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాంబాబు, గ్రామ సర్పంచ్ మౌనిక, కూటమి నాయకులు, అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. తొలుత జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో పర్యటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## గొల్లపాలెంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలి

ప్రజాభూమి,కాజులూరు.

కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదులదాడికి నిరసనగా దేశవ్యాప్తంగా చేపడుతున్న నిరసన ర్యాలీలో బాగంగా కాజులూరు మండలం గొల్లపాలెంలో స్టేట్ బ్యాంక్ నుండి కొవ్వొత్తులతో పలువురు నిరసనర్యాలీని చేపట్టారు. ఈ మేరకు శనివారం ఓ హిందూ మేలుకో ...అంటూకాశ్మీర్, పహల్గావ్ లో హిందువులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ మానవత్వంపై జరిగిన ఆమానుష దాడినికని ఖండిస్తూ చేస్తున్న నిరసన ర్యాలీలో పలువురు నిరసన కొవ్వొత్తుల ర్యాలీలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సీనియర్ నాయకులు శీలా మంతుల వీరభద్రరావు,



గొల్లపాలెం గ్రామంతో పాటు మండల పరిధిలో గల చుట్టుపక్కల గ్రామాలు చెందిన పలువురు స్వచ్ఛందంగా వచ్చి పాల్గొన్నారు.

## ఉగ్రవాదం పేరు చెప్పాలంటే హడలిపోయేలా చర్యలు తీసుకోవాలి...

ప్రజా భూమి ప్రతినిధి మండపేట



కాశ్మీర్ లోయలో ఉగ్రవాదం పేరు చెప్పాలంటేనే హడలి పోయేలా టెర్రరిస్ట్ లకు భారత ప్రభుత్వం తగిన బుద్ధి చెప్పాలని మండపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేమగిరి నూకరాజు, ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు నరాల రమేష్ లు అన్నారు. మండపేట ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుకు రెడ్డి ఉమేష్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన శాంతి ర్యాలీ లో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సోదరులతో కొవ్వొత్తులతో శాంతియుత ప్రదర్శన నిర్వహించారు. ఉగ్రవాదం నశించాలి, భారత్ మాతా కు జై అంటూ నినాదాలు చేశారు. అనంతరం నూకరాజు, రమేష్ లు మాట్లాడుతూ మన అనుకునే వారికి చిన్న గాయం తగిలితేనే తట్టుకోలేమని, అలాంటిది పహల్గావ్ లో ఉగ్రవాదులు కళ్ళ ముందే కుటుంబ సభ్యులను కాల్చి చంపారంటే ఆ బాధ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. జరిగిన ఉగ్రదాడిని జర్నలిస్ట్ సంఘాల తరుపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు . దీనిపై భారత ప్రభుత్వం సముచిత రీతిలో ఉగ్రవాదులకు బుద్ధి చెబుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఏసిటి స్వామి, ఆర్.టి.వి మాండ్రు ప్రసాద్ చౌదరి, ఎం న్యూస్ యన్నన సూర్య ప్రకాష్, ఈనాడు పవన్, వీబీసీ గుడ్ల రవీంద్ర, ఈనాడు జాయిన సాయి సత్యనారాయణ, ఏసీటీ గనిశెట్టి సూరిబాబు, పెన్ పవర్ వనపర్తి శ్రీనివాస్, ఏబీ 7 న్యూస్ అర్జున్, 180 భారత్ శివకుమార్, వీబీసీ కిరణ్, ఆంధ్రప్రభకరీం పాల్గొన్నారు.

## పర్యావరణానికి వ్యవసాయ అనుబంద రంగాలకు మేలు చేకూర్చే నాచు సాగు: కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



చెరువు ఆధారిత సముద్రపు (పాచి) నాచు సాగు వల్ల పర్యావరణానికి వ్యవసాయ అనుబంధ రంగాలకు మేలు చేకూరుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. శనివారం తూర్పు పాలెం బీచ్ రోడ్ లోని సీవీడ్జ్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఒక ఎకరం విస్తీర్ణంలో పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పా టు చేసిన ఫారం పాంట్స్ ఫిష్ పాంట్స్ చెరువులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యొక్క సాగు ద్వారా వచ్చే సముద్రపు నాచు కు భవిష్యత్తు లో మంచి డిమాండ్ రానున్నదని వ్యవసాయానికి సేంద్రియ ఎరువులు గాను పశువు లకు పశు గ్రాసం గాను చేపలకు కోళ్లకు దాణా గా ను, కాస్మెటిక్స్ రంగాలలో పర్యావరణ హితమైన ఉత్పత్తులను అందిస్తుం దన్నారు. ఆహారం, ఇంధనం మరియు ఎరువుల కోసం స్థిరమైన పరిష్కారాలను రూపొందించడానికి ప్రకృతి అందించే అద్భుత పంట అయిన సముద్రపు పాచి శక్తిని వినియోగించు కోవాలన్నారు. సముద్రపు నాచు సముద్రంలో సహ జంగా పెరుగుతుందనీ కార్బన్ ను తగ్గించి సము ద్రపు నాచు పొలాలకు ఎంతగానో సహాయపడు తుందన్నారు. తీరప్రాంత సమాజాలను శక్తివంతం చేస్తుందన్నారు వాతావర ణ మార్పు, ఆహార భద్రత పర్యావరణ ఆరోగ్యం వంటి ప్రపంచ సవాళ్లను పరిష్కరించే స్థిరమైన పరిష్కారాలకు దోహద పడటంపై దృష్టి పెట్టింద న్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధి హరి రామ రాజు ఉద్యాన అధికారి బివి రమణ, తాసిల్దార్ సుబ్రహ్మణ్యా చారి, ఎల్ డి ఎం కేశవ వర్మ, జిల్లా మత్స్య శాఖ అధికారి పివి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## ప్రకృతి వ్యవసాయంపై వ్యవసాయశాఖ,వెలుగు డిఆర్‌డిప శాఖలతో సమన్వయ సమావేశం



ప్రజాభూమి తొండూరు

ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా మండలకేంద్రంలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించడం జరిగింది వ్యవసాయశాఖ అధికారులు వెలుగు సిబ్బంది అధికారులు సహాయ సహకారాలు అందించాలని కోరడమైనది కార్యక్రమం లో ఎమ్ ఏ ఓ మధుసూదన్ రెడ్డి , ఏ పి ఎమ్ వెంకటనారాయణ మాస్టర్ ట్రైనర్ కె. నాగసుబ్బారాయుడు ,యూనిట్ ఇంచార్జ్ సుదీర్ కుమార్,మెంటారు పావని , సీసీలు ఆంజనేయులు, వీరమోహన్, జిలాని అకౌంటెంట్ హరి, ఆర్ ఎస్ కె ఇంచార్జి సతీష్ , ఐ సీ ఆర్ పి లు, ఎన్ ఎఫ్ ఐ లు, ఎమ్ ఎస్ ఓబీ లు వి ఓ ఏ లు ప్రకృతి వ్యసాయ రైతులు పాల్గొన్నారు

## వైసీపీ ప్రచార విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నిసార్ బాషా

### - క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తా - పలువురు అభినందనలు



ప్రజాభూమి, వేంపల్లె

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా వేంపల్లెకు చెందిన నిసార్ బాషా నియమితులయ్యారు. పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియామక ఉత్తర్వులను కేంద్ర కార్యాలయం శుక్రవారం అందజేసింది. ఈ మేరకు శనివారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసింది. దీంతో నిసార్ బాషా కు పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవి అవకాశం కల్పించిన మాజీ సిఎం, పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు కు కృతజ్ఞత తెలుపుతూ, ముఖ్యంగా తన రాజకీయ గురువు అయిన జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవి కుమార్ రెడ్డి కీ ప్రత్యేక కృతజ్ఞతలు వెల్లడించారు. పార్టీ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

## రాయపేట నియోజకవర్గానికి ఇన్చార్జి ని నియమించాలి.



ప్రజాభూమి ఒంటిమిట్ట:

రాజంపేట నియోజవర్గానికి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిని ప్రకటించాలని కొత్త మాధవరం లోని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు శనివారం కొత్త మాధ వరంలో మాజీ ఎంపీటీసీ, ఒంటిమిట్ట మండల బీసీ నాయకుడు నామాల వెంకటయ్య ఆహ్వానం మేరకు వారి పార్టీ ఆఫీస్ లో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, బీసీఆర్ అభిమానుల ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ప్రస్తుతం రాజంపేటలో నెలకొన్న గందరగోళ పరిస్థితులు, ఇంచార్జి లేకపోవటం, అధికారులు పలకక పోవడం, టీడీపీలోకి వచ్చిన వైసీపీ నాయకుల పెత్తనం తదితర విషయాల గురించి కూలంకషంగా చర్చించడం జరిగింది. సమావేశంలో పాల్గొన్న చాలామంది నాయకులు తమతమ అభిప్రాయాలు వెలిబుచ్చారు.అధికారం వచ్చి సంవత్సరం కావస్తున్నా రాజంపేటకు ఇంచార్జి లేకపోవటం, అధికారం ఉన్నా పెద్దగా ఉపయోగం లేదని, కార్యకర్తలు తీవ్ర నిరాశలో ఉన్నారని, ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు జరగడంలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేసారు. ఓడిపోయిన వ్యక్తికి ఇంచార్జి ఇవ్వడం ఆనవాయితీ అని, ఆలా ఇవ్వని పక్షంలో గత ఐదు సంవత్సరాలు కష్టపడిన బీసీఆర్ కు ఇంచార్జి ఇస్తే అందరికి న్యాయం జరుగుతుందని ముక్తకంఠంతో చెప్పారు.రాబోయే స్థానికసంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వైసీపీని ఎదుర్కోవాలంటే బలమైన నాయకుడు ఇంచార్జి గా ఉండాలన్నారు.ఈ ఆత్మీయ సమావేశంలో భారీ సంఖ్యలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు,బీసీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి విజయ భాస్కర్ రెడ్డి మృతి





ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని నారాయణ పాఠశాల సమీపంలో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి దేవిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి ( 65) సంవత్సరాలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఉలిమెళ్ళ గ్రామానికి చెందిన విజయ భాస్కర్ రెడ్డికి భార్య పద్మావతి, కుమారుడు కార్తీక్ రెడ్డి, కుమార్తె దీపికా రెడ్డిలు ఉన్నారు. ఇటీవల కాలంలో విజయభాస్కర్ రెడ్డికి పద్మావతికి కుటుంబ కలహాలతో ఇరువురు కూడా వేరువేరుగా నివాస ఉంటున్నారు. భార్య పద్మావతి కుమారుడు కార్తీక్ రెడ్డితో కలిసి ముద్దనూరురోడ్డు లో నివాసం ఉంటున్నారు. ఈ నైవేద్యంలో విజయ భాస్కర్ రెడ్డి తన ఇంటిలో శరీరం పై బట్టలు లేకుండా చేతి,మెడ పై రక్త గాయాలతో అనుమానా స్పద స్థితిలో మృతి చెందాడు. విగత జీవిగా పడి ఉన్న భాస్కర్ రెడ్డిని చూసిన స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న సీఐ చాంద్ బాషా,ఎస్సై నారాయణ లు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి, భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులను విచారించారు. భాస్కర్ రెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. శరీరం పై గాయాలు ఉండడంతో డబ్బుల కోసం భాస్కర్ రెడ్డిని హత్య చేసి ఉంటారని స్థానికులు ఆరోపి స్తున్నారు. విజయభాస్కర్ రెడ్డి ఆరోగ్యం సరిగా లేక మృతి చెందాడ లేక ఎవరైనా హత్య చేశారా? అనే కోణంలో విచారణ చేపట్టామని అనుమానా స్పద స్థితిలో మృతి చెందినట్లు కేసు నమోదు చేసినట్లు సిఐ చాంద్ భాషా తెలిపారు.


## శ్రీ హనుమజ్జయంతి ఉత్సవాల కరపత్రాలు విడుదల



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలో శ్రీ హనుమజ్జయంతి ఉత్సవాల కరపత్రల ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. పట్టణంలోని స్థానిక శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లో హనుమ జయంతి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను వేంపల్లి సీఐ. నరసింహులు విడుదల చేశారు. మే 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, హిందూ బంధువులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులతో పాటు హిందూ బంధువులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి...



ప్రజాభూమి పులివెందుల(తొండూరు)

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం తొండూరు మండలం ఇనగలూరు గ్రామం వద్ద చోటు చేసుకుంది. ఇనగ లూరు గ్రామానికి చెందిన బొగ్గుల పెద్ద గంగిరెడ్డి (68) వ్యక్తిని ఓ గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో అయన అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తొండూరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## చోరీ కేసులో ఆరుగురు నిందితులు అరెస్ట్

### 20 తులాల బంగారం, 248 గ్రాముల వెండి, ద్విచక్ర వాహనాలు, ఒక టీవీ స్వాధీనం

### వివరాలు వెల్లడించిన డి. ఎస్. పి మురళి నాయక్



ప్రజాభూమి, పులివెందుల

జిల్లాలో దాదాపు 12 చోరీలకు పాల్పడ్డ ఆరుగురు నిందితులను అరెస్టు చేసి,వారి వద్ద నుంచి 20 తులాల బంగారం, 248 గ్రాముల వెండితో పాటు ఒక టీవీ,రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు డి. ఎస్. పి మురళి నాయక్ తెలిపారు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో డీఎస్పీ మురళి నాయక్ వివరాలను వెల్లడించారు. సీఐ చాంద్ భాషా,రూరల్ సీఐ వెంకటరమణ లు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా పులివెందుల ఉలిమెళ్ళ రింగ్ రోడ్ నుంచి వేంపల్లి కు రెండు ద్విచక్ర వాహనంలో వెళ్తున్న పులివెందులకు చెందిన వల్లెపు నవీన్, వేంపల్లి మండలం నంది పల్లె గ్రామానికి చెందిన కత్తులూరు గణేష్ , లింగాల మండలం, దొడ్ల వాగు గ్రామానికి చెందిన మంజుల గంగాధర్, పులివెందుల నగిరి గుట్ట కు చెందిన కొమ్మెర రాజశేఖర్ , తొండూరు మండలం వేముల గ్రామం నికి చెందిన వల్లెపు గంగాధర్, వేముల మండలం వేముల గ్రామానికి చెందిన వల్లెపు వెంకటచంద్ర మహేష్ లను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారన్నారు. ఈ విచారణలో జిల్లాలోని 12 చోట్ల దొంగతనం చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారన్నారు . వీరి వద్ద నుంచి సుమారు 23 లక్షలు విలువ చేసే 20 తులాల బంగారు, 248 గ్రాముల వెండి ఆభరణ ము లతో పాటు రెండు మోటార్ సైకిల్ , ఒక టీవీని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. దొంగలను పట్టుకున్న కృషిచేసిన హెడ్ కానిస్టేబుల్ లు వేణుగోపాల్ రెడ్డి, నూర్ భాషా, కానిస్టేబుల్ రామ్ రమేష్, ఎల్లారెడ్డి, సుబ్రహ్మణ్యం సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించడం జరిగిందని, ఈ సిబ్బందికి రివార్డ్ మనీని జిల్లా ఎస్పీ అశోక్ కుమా ర్ చేతుల మీదుగా అందజేయడం జరుగుతుందని డీఎస్పీ తెలిపారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు బద్రతా నియమాలు పాటించాలి- వాహన పత్రాలు తప్పనిసరి కలిగి ఉండాలి

### - సీఐ.టి.నరసింహులు



ప్రజాభూమి, వేంపల్లె

ప్రతి ఒక్కరూ రోడ్డు బద్రతా నియమాలు పాటించాలని సీఐ.టి.నరసింహులు సూచించారు. శనివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఓవర్ స్పీడ్, మైనర్ డ్రైవింగ్, రాంగ్ పార్కింగ్, సరైన పత్రాలు, రోడ్డు ప్రమాదాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రయాణాల్లో బద్రతా నియమాలు పాటించడం సురక్షితం, మీపై ఆధార పడ్డ కుటుంబానికి ఎంతో క్షేమకరం అన్నారు. బాధ్యత రాహిత్యంగా వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. అలాగే ట్రాఫిక్ రూల్స్ ఖచ్చితంగా పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. అంతేకాకుండా వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు కలిగి ఉండాలని, ఎక్కడ పడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేయవద్దని, నిభందనలు అతిక్రమిస్తే జరిమానాతో పాటు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపాల్ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కాల గంగమ్మ తిరునాళ్ల మహోత్సవం : గంగమ్మను దర్శించుకునేందుకు పోటెత్తిన భక్తులు

### భక్తులకు ఎటువంటి అసౌకర్యం పడకుండా అన్నప్రసాదాలు ఏర్పాటు

### చెక్కభజనలు బండలాగుడు పోటీలు ప్రత్యేక ఆదర్శంగా నిలిచాయి



ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట చెరువు కట్టపై వెలసిన శ్రీ శ్రీ శ్రీ కాల గంగమ్మ అమ్మవారి తిరుణాల మహోత్సవం శనివారం నాడు భక్తులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు పట్టు వస్త్రాలు బంగారు ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు వేకువ జాము నుండి భక్తులు పెద్ద సంఖ్యలో కాలకంగమ్మ అమ్మవారిని మొక్కుకొని తమ ముక్కులు తీసుకున్నారు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా అన్నప్రసాదాలు కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రసాదాలు అందజేశారు అలాగే బండలాగుడు పోటీలు చెక్కభజనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి కాల గంగమ్మ అమ్మవారి గుడి విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు వచ్చిన ప్రతి ఒక్కరు పాడిపంటలు, పశుపక్షాదులు సుభిక్షంగా ఉండాలని ఒంటిమిట్ట చెరువు నిండి అలుగు పోలాలని అమ్మవారిని ముక్కుకొని కాయా కర్పూరం సమర్పించారు. కాల గంగమ్మ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా పర్యవేక్షించారు.



## జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాద దాడిలో టూరిస్టులు మరణించడం అత్యంత బాధాకరం

### కాంగ్రెస్ పార్టీ పులివెందుల మండల అధ్యక్షుడుఅనిల్ కుమార్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకు లపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమా ర్చడాన్ని కాంగ్రెస్ పార్టీ పులివెందుల మండల అధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి ఖండించారు.ఈ సందర్భంగా శనివారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ ఉగ్రదాడిలో మరణించిన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా అన్నారు. గాయప డిన వారు త్వరగా కోలుకోవాలని దేవుని కోరుకుం టున్నానని తెలిపారు. ఈ కష్టకాలంలో వారి కుటుం బాలకు మనోధైర్యం ప్రసాదించాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడి వెనుక పాకిస్తాన్ హస్తము ఉన్నట్టు తెలుస్తుందని ఆయన అన్నారు.

## అనుమతులు లేని చర్చి నిర్మాణ పనులను అడ్డుకున్న హిందూ జేఏసీ నాయకులు,



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణం కడప రోడ్డు లో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో కొందరు వ్యక్తులు అనుమతులు లేకుండా చర్చి నిర్మాణ పనులు చేపడుతుండగా హిందూ జేఏసీ బిజెపి నాయకులు, వంగల శశిభూషణ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు హిందూ బంధువులతో కలిసి చర్చి నిర్మాణ పనులను అడ్డుకున్నారు. అనుమతులు లేకుండా చర్చి నిర్మాణ పనులు చేయడం ఏమిటని ? ప్రశ్నించారు. దీంతో మాటకు మాట పెరగడంతో ఇరువురు మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసు కుంది ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ నారాయ ణ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని ఇరు వర్గాలకు నచ్చజెప్పారు. అనంతరం ఆ స్థలంలో చర్చి నిర్మాణ పనులు జరపమని నివాస గృహం నిర్మించుకుంటామని చర్చి నిర్వాహకులు తెలపడంతో హిందూ జేఏసీ నాయకులు శాంతించారు. దీంతో వివాదం సద్దుమనిగింది.

## కొత్త వక్ఫ్ చట్టం రాజ్యాంగ విరుద్ధం

### పిసిసి అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి



ప్రజాభూమి, కడప

భారత రాజ్యాంగ విరుద్ధంగా కొత్త వక్ఫ్ సవరణ చట్టం %-% 2025 ను కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకురావడంపై విజయవాడలో శుక్రవారం 'సంవిధాన్ బచావో అభియాన్' (భారత రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమం) పై విస్తృత రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కర పత్రాలను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి.సి.సి. అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలను అణగదొక్కేందుకు మాత్రమే ఇలాంటి రాజ్యాంగ వ్యతిరేక చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు. వక్ఫ్ ఆస్తులను బడా పారిశ్రామికవేత్తలకు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. మైనార్టీలకు చెందిన ఆస్తులను అన్యాక్రాంతం చేసేందుకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వ ఆటలను కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందన్నారు. ఈ కరపత్రాలను ఇంటింటా తీసుకువెళ్లి పార్టీ నాయకులు, కార్యకర్తలు పంపిణీ చేయాలని కోరారు. ప్రజలను చైతన్యవంతులు చేసి చట్టం రద్దు చేసే వరకు వివిధ దశల్లో పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగపు అధ్యక్షుడు దాదా గాంధీ మాట్లాడుతూ స్వాతంత్ర్య కాలంలో ఎందరో మైనార్టీ నేతలు దేశం కోసం త్యాగం తమ ప్రాణాలు చేశారన్నారు. మొదటి నుండి ముస్లిం మైనార్టీలు దేశం కోసం పాటుపడుతున్నట్లు చెప్పారు. కొత్త వక్ఫ్ చట్టం ముస్లిం మైనార్టీలను ఉనికి లేకుండా చేసేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ చట్టం తీసుకు వచ్చిందని ఆరోపించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ మాట్లాడుతూ ఈ కొత్త వక్ఫ్ చట్టం ద్వారా ముస్లిం మైనార్టీలు పూర్తిగా బానిసలు అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఈ కరపత్రాలను రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేసి ప్రజలు, ముస్లిం మైనార్టీలలో చైతన్యం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ చట్టం రద్దు చేసే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు. తదనంతరం వైయస్సార్ జిల్లా మైనార్టీ విభాగపు అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్ మాట్లాడుతూ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి సొంత జిల్లా వైఎస్ఆర్ జిల్లా నుండి కొత్త చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను రూపొందించినట్లు తెలిపారు. ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి ఈ చట్టం రద్దు చేసే వరకు పోరాడుతామని తెలిపారు. పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఈ కరపత్రాలను ఆవిష్కరించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు సంయుక్తంగా కొత్త చట్టానికి వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా, మాజీ కేంద్రమంత్రి జెడి శీలం, మాజీ ఎమ్మెల్యే మస్తాన్వలి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి, సిడబ్ల్యుసి సభ్యుడు రఘువీరారెడ్డి ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ పరిశీలకుడు షేక్ బాజీ, డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్దుల్ ఖాన్ పాల్గొన్నారు.

# ఆధునిక వైవాహిక జీవితానికి అర్ధనారీశ్వర తత్వం ఆదర్శం

## ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఆధునిక వైవాహిక జీవితానికి పార్వతీ పరమేశ్వరుల అర్ధనారీశ్వర తత్వం ఆదర్శంగా నిలుస్తుందని ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. రెంటచింతల సీతామహాలక్ష్మి పేరుతో మార్కాపురంలోని మార్కండేయ స్వామి దేవస్థానంలో ఏర్పాటుచేసిన స్మారక ఉపన్యాసంలో పొన్నూరు వేంకట శ్రీనివాసులు "అర్ధనారీశ్వర తత్వం – ఆధునిక వైవాహిక జీవితం" అనే అంశంపై ప్రసంగించారు. సృష్టి ప్రారంభంలోనే పరమేశ్వరుడు పార్వతి దేవికి తన శరీరంలో అర్థం భాగాన్ని ఇచ్చి కలియుగంలో భార్యాభర్తల అనుబంధానికి ప్రతీకగా నిలిచారని అన్నారు. కొత్తగా వివాహమైన నూతన దంపతులు అర్ధనారీశ్వర తత్వాన్ని అవగాహన చేసుకోవడం ద్వారా నిండు నూరేళ్ల భార్యాభర్తలు రెండు శరీరాలు ఒక ఆత్మగా గడపవచ్చని అన్నారు. అటువంటి కుటుంబాల వల్ల కుటుంబ శ్రేయసే కాకుండా, సమాజ శ్రేయస్సు, ప్రపంచ శ్రేయస్సు కూడా ముడిపడి ఉంటాయని అన్నారు. శివుడు అంటే శాంతి స్వరూపుడని, శివ ఆరాధన వల్ల సకల ఐశ్వర్యాలు, సంపదలు కలగటమే కాకుండా మోక్షాన్ని కూడా ఇచ్చే మహాదేవుడు పరమేశ్వరుడని తెలిపారు. ఉపన్యాసం అనంతరం కార్యక్రమ నిర్వాహకులు రెంటచింతల అంబయ్య శాస్త్రి, సీనియర్ అడ్వకేట్ పురాణం సుబ్రహ్మణ్యం ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు కె.వి.రమణారెడ్డి, రఫీ, ఎం.వి. రమణ, తోట శ్రీనివాసరావు, ఐటిఐ కాలేజీ లెక్చరర్ డి. మధుసూదనరావు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం వాసికి గిన్నిస్ బుక్ ఆఫ్ అవార్డు సొంతం

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ ఇన్చార్జిగా పనిచేస్తున్న దార కుమార్ అలియాస్ జాషువా గిన్నిస్ బుక్లో చోటుసంపాదించా రు. ప్రపంచ స్థాయిలో జరిగిన ప్రదర్శనలో హల్లెల్ మ్యూజిక్ స్కూల్ సంగీత కళాకారుల బృందం ఆధ్వర్యంలో కీబోర్డులో సరళి స్వరాలను 45 సెకండ్లలో స్వరపరిచి గంటలో 1046 వీడియోలు గత సంవత్సరం డిసెంబర్ 1న అప్లోడ్ చేయడం ద్వారా ఈ ఘనత సాధించారు. కాగా, ఈనెల 25న విజయవాడలో జరిగిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ప్రతినిధుల సమక్షంలో పాస్టర్ దంగిడి అగస్టెన్ చేతుల మీదుగా మెడల్ గిన్నిస్ వరల్డ్ ధ్రువ పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా పుర ప్రముఖులు క్రైస్తవ సంఘాలు, చర్చి సభ్యులు , మిత్రులు,కుటుంబ సభ్యులు పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

# ఉచిత అంబులెన్స్ ప్రారంభించిన కందుల రామ్ రెడ్డి

## పేద ప్రజలకు సేవ చేయడంలోనే ఆనందం ఉంది ప్రవీణ్ కుమార్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉచిత అంబులెన్స్ శనివారం మార్కాపురం పట్టణంలో ఏఎంసీ డైరెక్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందుల రామిరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం ప్రాంతంలో పేద ప్రజలు ఎక్కువగా ఉన్నారు గుంటూరు, ఒంగోలు, విజయవాడ, దూరప్రాంతాలకు వైద్యం కోసం వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉందని ఇలాంటి సమయంలో మన ఏఎంసీ డైరెకర్ ప్రవీణ్ ఉచిత అంబులెన్స్ ఏర్పాటు చేయడం అభినంద నీయమనిమంచిశుభపరిణా మమని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ ఇన్చార్జి పివి కృష్ణారావు, అనిల్, ఓభిన బోయిన రామాంజనేయులు, కొత్త శ్రీనివాస్ రెడ్డి, రాజేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు పాల్గొన్నారు

# ఔషధ ఆవిష్కరణలో "ఐపిఆర్" కీలకం

ప్రజా భూమి, రామచంద్రపురం




ఔషధ ఆవిష్కరణ మరియు అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో మేధో సంపత్తి హక్కులు (ఐపిఆర్) కీలకమని శ్రీ వెంకటేశ్వర యునివర్శిటి రీసెర్చ్ & డెవలప్మెంట్ డైరెక్టర్ నరసింహ గొల్ల తెలిపారు. శనివారం రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రాంగణంలో వరల్డ్ మేధో సంపత్తి హక్కులు దినోత్సవం సందర్భంగా నిపుణుల సెషన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తగా హాజరైన నరసింహ గొల్ల మాట్లాడుతూ. ఔషధ అభివృద్ధి మరింత సంక్లిష్టంగా మారుతున్నందున, ఆవిష్కరణలను రక్షించడానికి ఐపిఆర్ కీలకమని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ నిర్వాహకుడు లక్ష్మయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజ అకడమిక్ డైరెక్టర్ శరవణ కుమార్, బోధన సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# చిన్నగొట్టిగల్లు మండలంలో ఏనుగు దాడిలో సిద్దయ్య మృతి చెందడం బాధాకరం..!

## -సిద్దయ్య అంత్యక్రియల ఖర్చులకు స్థానిక నాయకులద్వారా 25 వేల రూపాయలు అందించిన ఎమ్మెల్యే పులివర్తి నాని ..

ప్రజా భూమి, చంద్రగిరి:



చిన్నగొట్టిగల్లు మండలం చిట్టేచర్ల పంచాయతీ పరిధిలోని దాసరిగూడం కి చెందిన సిద్దయ్య ఏనుగుల దాడిలో మృతి చెందడం బాధాకరమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గారు విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు. శనివారం జరిగిన సిద్దయ్య అంత్యక్రియలఖర్చుల నిమిత్తం 25 వేల రూపాయలను స్థానిక నాయకుల ద్వారా వారి కుటుంబ సభ్యులకు అందించారు. సిద్దయ్య కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన నష్ట పరిహారాన్ని త్వరగా వచ్చే విధంగా, చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. శేషాచల అటవీ ప్రాంతంలోని రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని,ఏనుగుల సంచారం ఉంటే, అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని ఎమ్మెల్యే కోరారు. ఇలాంటి విషయాలలో అటవీశాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి, త్వరితగతిన స్పందించాలని ఆయన వారిని ఆదేశించారు.

# కాశ్మీర్లో ఉగ్రవాద దుశ్చర్యలను నిరసిస్తూ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ర్యాలీ

## ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఎన్వి రమణ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిరూపంగా ఉన్న భారత దేశంలో విభిన్న కులాల మధ్య మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగాఉగ్రవాదులుజమ్ముకాశ్మీర్లోని పహల్గమ్ లో పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరపడం అమానుషమని ఏపి యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపియూడబ్లూజే) జిల్లా అధ్యక్షులు ఎన్ వి రమణ అన్నారు. జమ్ము కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడులనునిరసిస్తూఏపీడబ్ల్యుయుజే ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో శాంతి ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక శతాబ్దాలుగా భారత్లో కులాలకు, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు స్నేహపూర్వకమైన వాతావరణంలో జీవిస్తున్నారని అన్నారు. ఉగ్రవాదులు కాల్పులు జరిపినప్పటికీ ఆయా ప్రాంతాల్లో ఉన్న పర్యాటక గైడులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో బాధితులకు అండగా ఉండి వైద్య సహాయం అందించడమే కాకుండా, సురక్షితంగా వారి గమ్యస్థానాలకు వెళ్లేందుకు తగిన ఏర్పాట్లు చేశారని, ఈ సందర్భంగా పహల్గమ్ ముస్లింప్రజలనుఅభినందిస్తున్నామని ఆయన అన్నారు. కాల్పులు జరిపి అమాయక ప్రజల ప్రాణాలను. తీయడంద్వారా ఉగ్రవాదులు సంబరపడుతున్నారని, ఇది వారి మూర?త్వానికి నిదర్శనమని అన్నారు. గతంలోకూడా ఉగ్రవాదులు అనేక సందర్భాల్లో అమాయక ప్రజలను అత్యంత దారుణంగా హత్య చేయడం జరిగిందని గుర్తు చేశారు. మతసామరస్యానికి ప్రతీక అయిన భారత్ ను విడదీయడం ఎవరి తరం కాదని, కావున ఈ విషయాన్ని ఉగ్రవాదులు గ ు ర ్త ించ ు కో వాల ని యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్వి రమణ హెచ్చ రించారు. పహల్గ మ్సంఘటనకు పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఎపియుడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మూల అల్లూరి రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పహల్గమ్ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజేయు మాజీ సభ్యులు జివిఎల్ నరసింహారావు, కెవి సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి మోహన్ రెడ్డి ఎలక్ట్రానిక్ మీడియాఅసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె బాజీవలి, యూనియన్ జిల్లా కోశాధికారి డి బాబి, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ కె అన్ను, సుబ్రమణ్యం, యూనియన్ నాయకులు ఎస్ కె మహబూబ్ భాష,ఆదినారాయణ, సయ్యద్ షాకీర్ హుస్సేన్,మల్లికార్జున, నరేంద్ర, వి.రాజు, ఎస్ కె మస్తాన్ బాబు, ఎస్ కె కరీం,ఎస్ కె బషీర్, ఎస్ కె రఫీ, అర్ చెన్నయ్య, అన్వర్ భాష, వై సుబ్బారావు, శేఖర్, మల్లికార్జున రెడ్డి,యోగి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చే గంగజాతర పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాభూమి, చంద్రగిరి: (తిరుపతి)





తాతయ్యగుంట గంగజాతర వాల్ పోస్టర్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శనివారం ఉదయం ఆవిష్కరించారు. మే 6వ తేది చాటింపుతో జాతర ప్రారంభమై మే 13వ తేది వరకు జరుగుతాయని ఆయన చెప్పారు. మే 14 తేది తెల్లవారుజామున అమ్మవారి విశ్వరూప దర్శనంతో జాతర ముగుస్తుందని ఆయన తెలిపారు. మే 10వ తేది అమ్మవారికి శేషవస్త్రాలు సమర్పించనున్నట్లు ఆయన వివరించారు. గత ఏడాది ఎన్నికల కారణంగా అధికారుల పర్యవేక్షణలో జాతర జరిగిందని ఆయన చెప్పారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటైయ్యాక జరుగుతున్న మొదటి జాతరను వైభవంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. రాయలసీమలో అతి పెద్దదైన తాతయ్యగుంట గంగ జాతరను సంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. రోజుకో వేషంతో అమ్మవారిని భక్తులు కొలుచుకోవడం ఆనవాయితీ అని ఆయన తెలిపారు. దీనికి అనుగుణంగా సామాన్య భక్తులకు అమ్మవారి దర్శనం శీఘ్రగతిన అయ్యేలా చర్యలు తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం లో యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పోరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం, ఈఓ జయకుమార్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, మబ్బు దేవనారాయణ రెడ్డి, బిజెపి నాయకులు అజయ్, జనసేన నాయకులు రాజారెడ్డి, పులుగోరు మురళీ, బుల్లెట్ రమణ, శ్రీధర్ వర్మ, ఆముదాల తులసి, పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో సిపిఆర్ పై శిక్షణ కార్యశాల ముగింపు కార్యక్రమం:

ప్రజాభూమి, చంద్రగిరి:



తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లోని నర్సింగ్ కళాశాల మరియు చంద్రగిరిలోని మోడల్ రూరల్ హెల్త్ రీసెర్చ్ యూనిట్ (ఎం.ఆర్.హెచ్ .ఆర్.యు.) – ఆంధ్రప్రదేశ్ సంయుక్తంగా ఈనెల 25 మరియు 26 తేదీలలో నర్సింగ్ విద్యార్థినులు మరియు కమ్యూనిటీ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్స్ లకు "సీపీఆర్ శిక్షణ" పై కార్యశాల (వర్క్షాప్)ను నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుండి వచ్చిన వారు తాము పని చేస్తున్న గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు సిపిఆర్ ను నేర్పి, అత్యవసర సమయాలలో వారి ప్రాణాలను కాపాడడానికి తగిన విధంగా సన్నద్ధులను చేసేందుకు మరియు బి.ఎస్.సి. నర్సింగ్ చివరి సంవత్సరం విద్యార్థినులను వారి భవిష్యత్తు కార్యాచరణకు సన్నద్ధం చేసే విధంగా సమర్థవంతమైన శిక్షణనుఇవ్వడం లక్ష్యంగా ఈ కార్యశాల నిర్వహింప బడింది. నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. గంగా భవానిబీ శ్రీవేంకటేశ్వర వైద్య కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా. సునీతబీ హైదరాబాద్ ఐసిఎంఆర్–నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ లోని క్లినికల్ ఎపిడెమియాలజీ డివిజన్ విభాగాధిపతి మరియు సైంటిస్ట్ 'జి' (డైరెక్టర్ గ్రేడ్ సైంటిస్ట్) అయిన డా. జె.జె. బాబు గెద్దం ఈ కార్యశాల నిర్వాహక కమిటీ సభ్యులుగా వ్యవహరించారు. .ఎం.ఆర్.హెచ్.ఆర్.యు. శాస్త్రవేత్త డా. యు.వి. ప్రసాద్బీ స్విమ్స్ కార్డియాలజీ ప్రొఫెసర్ డా. వి.వనజాక్షమ్మ, ఎమర్జెన్సీ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. రోహిత్ గుప్తా, ఫిజియోథెరపీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డా. ఎం. సురేష్ కుమార్ మరియు డా. కవిత ఈ వర్క్ షాప్ లో రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించారు. ఈ వర్క్షాప్లో పాల్గొన్న వారికి సిపిఆర్ గురించి సవివరంగా బోధన మరియు ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించడం ద్వారా సమగ్ర శిక్షణ అందించబడింది. ఈ కార్యశాలలో వర్శిటీ నర్సింగ్ కళాశాల బోధనా సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.



# రైతు సిద్దయ్య మృతి దురదృష్టకరం..!

## – రూ.10 లక్షలు పరిహారం ప్రకటించిన డిప్యూటీ సీఎం: జనసేన ఇన్చార్జ్ దేవర మనోహర్..

ప్రజాభూమి, చంద్రగిరి:



తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని చిన్నగొట్టిగల్లు మండలం దాసరిగూడెం గ్రామానికి చెందిన ఆర్.సిద్ధయ్య(72) ఏనుగులు దాడిలో మృతి చెందడం దురదృష్టకరమని చంద్రగిరి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ దేవర మనోహర్ అన్నారు. శనివారం సిద్దయ్య అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. శుక్రవారం రాత్రి దాడి జరిగిన ఘటనా ప్రాంతాన్ని జనసేన నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సిద్దయ్య కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.10 లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలని నిర్ణయించారని దేవర మనోహర్ తెలిపారు. ఏనుగుల సంచారాన్ని, వాటి కదలికలను ఎప్పటికప్పుడు, పరిశీలిస్తూ సమీప గ్రామ ప్రజలకు సమాచారాన్ని అందించేందుకు, అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నప్పటికీ, ఇటువంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. సిద్దయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# ప్రభుత్వం పథకాలు, పారిశుధ్యం, రోడ్లు, త్రాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి జిల్లా కలెక్టర్

ప్రజా భూమి, అనంతపురం



ప్రభుత్వం పథకాలు, పారిశుధ్యం, రోడ్లు, త్రాగునీటి సరఫరా, వీధి లైట్లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. శనివారం నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పారిశుద్ధ్యం కార్యక్రమంపై మున్సిపల్ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు, సూపరిండెంట్ ఇంజనీర్, సానిటరీ ఇన్స్పెక్టర్లు, అనంతపురం సానిటరీ సెక్రటరీలు తదితరులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లాలోని వివిధ పథకాలను అమలు, వివిధ రకాల పనులను కలెక్టర్ల ద్వారానే నిర్వహించే పద్ధతి ఉందని, దానిని సరైన పద్ధతిలో చేయాల్సిన బాధ్యత తమపై ఉందని, దీనిలో ముఖ్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ఇతర ప్రాధాన్యత విషయాలను, పారిశుధ్యం, రోడ్లు త్రాగునీటి సరఫరా, వీధి లైట్లు అంశాలపై అధిక ప్రాధాన్య తీస్తున్నామని, వాటిని అమలు చేయాల్సిన మనందరిపై ఉందన్నారు. పట్టణ ప్రాంతాలలో పరిశుభ్రతను అందరూ ఒక టీం వర్క్ గా ఒకే పద్ధతిలో, అవగాహనతో నిర్వహించే విధంగా చూడాలని కమిషనర్లను ఆదేశించారు. సానిటరీ వర్కర్లను పెంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఉన్నవారితో సక్రమంగా పని చేయించాలని, సానిటరీ ఇన్స్పెక్టర్ల పదోన్నతులకు సంబంధించి నివేదికలు తయారు చేయాలని, వార్డు సానిటేరియన్ సెక్రెటరీలు మీకు ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని, అనునిత్యం మానిటరింగ్ చేయాలని, మున్సిపల్ కార్యాలయం నందు కమాండ్ కంట్రోల్ ఏర్పాటు ఫిర్యాదులు మానిటర్ చేసేందుకు ఉద్యోగులు నియమించాలని, ప్రతిరోజు వచ్చే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని, వార్తాపత్రికలలో ఇతర మాధ్యమాల ద్వారా వచ్చే సమస్యలను ద్వారా 'ముందు' 'తర్వాత' ఛాయాచిత్రాల ద్వారా సమస్యలను పరిష్కరించిన వాటిని ప్రదర్శించే విధంగా నివేదికలో తయారు చేయాలని అన్నారు. ప్రతిరోజు ఇంటింటికి చెత్తను సేకరించే పనిని %ఖాదీ% లలో 6 గంటలకు ప్రారంభించే విధంగా చూడాలని, చెత్తను సేకరించుటకు సరిపడా వాహనాలను ఏర్పాటు చేయాలని, ప్రతి వాహనం వర్కింగ్ కండిషన్లో ఉండాలని, వాహనాలు మరమ్మత్తులకు గురైతే దానిని ఆరు గంటల వ్యవధిలోపల మరమ్మత్తులు పూర్తి చేయాలని, మున్సిపాలిటీలో ఉన్న నిధులను ఉపయోగించాలని, రూట్ ప్లాన్ పెట్టాలని, డోర్ టు డోర్ మనుషులు వెళ్లినది, వెహికల్ వెళ్ళినది %+వశీ% సమన్వయ ఫోటోలతో పాటు ఆ సంబంధిత వార్డ్ సెక్రటేరియట్లో పారిశుధ్యం యొక్క సంబంధిత %ఔూజు% లలో క్రింది సమాచారం పోస్ట్ చేయాలని, అందరూ మున్సిపల్ కమిషనర్లు ఉదయం 6 గంటలకు ఇన్స్పెక్షన్ కు వెళ్లాలని, సమస్యాత్మక ప్రదేశాలలో పర్యటించి వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాహనాలకు డ్రైవర్లు లేనిచోట పనిచేస్తున్న సిబ్బందిలో డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వారిని ఆ పనులకు కేటాయించవచ్చునని, డ్రైవర్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని అందరూ మున్సిపల్ కమిషనర్లు ఆప్కాస్ ద్వారా కాంట్రాక్టు పద్ధతిలో ఐదు కంటే ఎక్కువ పోస్టులు ఉన్నచోట రూల్ ఆఫ్ రిజర్వేషన్ అనుసరించి నియామకాలు చేపట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. సింగిల్ ఉపయోగ ప్లాస్టిక్స్ నిషేధం అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఆర్డి విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు, సూపరిండెంట్ ఇంజనీర్,సానిటరీ ఇన్స్పెక్టర్లు, అనంతపురం సానిటరీ సెక్రటరీలుపాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677